నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | సెప్టెంబర్ 26, 2023 | www.navatelangana.com

రెవెన్యూ డివిజన్ చండూరులో ఉన్నట్టా లేనట్టా

నవతెలంగాణ-చండూరు



అధికారుల తీరుతో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చండూరులో ఉన్నట్టా లేనట్టా లేక మరో చోటుకు తరలించే ప్రయత్నం ఏమైనా చేస్తున్నారా అనే అనుమానం ప్రజలలో నెలకొంది. స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేయబోయేది రెవిన్యూ డివిజన్ కార్యాలయమా లేక ప్రభుత్వ ఆసుపత్రా అనే సందిగ్ధత చండూరు ప్రజల్లో నెలకొంది. సోమవారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ రవి స్త్రీ శక్తి భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఆసుపత్రి కి భవనం సరిపోతుందా లేదా అని పరిశీలించారు. దానికి వైద్యాధికారి సరిపోతుందని సమాధానం ఇవ్వడంతో అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల ఉప తహశీల్దార్ వైద్యాధికారి రాజు, ఏఈ రమేష్ తదితరలు పాల్గొన్నారు.

నేడు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నేడు ఉదయం 10.30 గంటలకు

నల్లగొండ జిల్లా కేంద్రంలో సాగర్ రోడ్డు యందు గల వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహమునకు ప్రభుత్వ పరంగా, అధికారికంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల అధ్యక్షుల చేత పూలమాలలు వేసి నివాళులు అర్పించ నున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా లోని ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ సంఘాల నాయకులు, చేతి వృత్తిదారుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కార్య వర్గ సభ్యులు, ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ ప్రకటన లో కోరారు.

సమస్యలు పరిష్కారమయ్యేవరకు సమ్మె విరమించేది లేదు



కొండమల్లేపల్లి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ కనీస వేతనాలు, గ్రాడ్యుటి, తదితర సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం అన్నారు. సోమవారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 15 వ రోజు నల్గొండ పట్టణంలోని గడియారం సెంటర్లో అంగన్వాడీల రాస్తారోకో చేయడం జరిగింది. సుమారుగా గంట వరకు ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ చట్టబద్ధంగా నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తున్నా అంగన్వాడీ ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడుతూ సమ్మెను విచ్ఛిన్నం చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్, కనీస వేతనం, గ్రాడ్యుటి, ఈఎస్ఐ,పిఎఫ్, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులను మోసం చేసే విధంగా ఐసిడిఎస్ మంత్రి హామీలు ఉన్నాయని మండిపడ్డారు.మంత్రి హామీలు సమస్యలను పరిష్కారం చేయకపోగా మరింత అసంతృప్తిని పెంచిందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్ ను ఏవి కూడా ప్రస్తావించకుండా ఆ డిమాండ్స్ ను పక్కకు పెట్టి కేవలం చనిపోయిన తర్వాత ధహన సంస్కారాలు నిర్వహించడానికి టీచర్లకు 20,000, ఆయాలకు 10,000 ప్రభుత్వ నిర్ణయం చేయడం దుర్మార్గమైన నిర్ణయం అని అన్నారు. టీచర్లకు ఆయాలకు చావులో డబ్బులు వ్యత్యాసం చూపించడం మానవత్వం లేని చర్యాని అన్నారు. మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో ఉన్న జేఏసీ సంఘాన్ని సిఐటియు, ఏఐటియుసిని చర్చలకు పిలిచి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు రత్నమాల, ప్రకృతాంబ, ప్రమీల, సునీత, పార్వతి, సునంద,సరిత,యాదమ్మ, లక్ష్మమ్మ,నాగమణి సముద్రమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం 15 రోజుకు చేరుకుంది సమ్మెలో భాగంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు స్థానిక రాజీవ్ చౌక్ వద్ద మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అంగన్వాడిల చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆర్డీవో ఆఫీస్ ముందు జరిగిన ధర్నాలో సోమవారం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయడంలో అంగన్వాడీల పాత్ర ముఖ్యమైందని రాష్ట్ర ముఖ్యమంత్రి అనేకసార్లు చెప్పారని గుర్తుచేశారు. రాష్ట్రంలో 9 సంవత్సరాలకు ముందు అధికారంలోకి వచ్చినాడు ముఖ్యమంత్రి పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం కెసిఆర్ నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించకల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు 10 లక్షలు హెల్ప్ హెల్పర్లకు ఐదు లక్షలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లిరైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ మండల కార్యదర్శి పిల్లుట్ల సైదులు సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి ఏఐటీయూసీ జిల్లా



నల్లగొండ

నాయకులు బంటు వెంకటేశ్వర్లు, సయ్యద్, అంగన్వాడీలు పార్వతి, నిర్మల, మల్లీశ్వరి, ప్రమీల, రాధభాయ్, అరుణ, స్వరాజ్యం, వజ్రమ్మ రాణి, లక్ష్మీ రషీద, విజయ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనాలను అందజేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలో అంగన్వాడీల సమ్మెలో పాల్గొని వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, నాగటి నాగరాజు, బిజిలి లింగయ్య, పరిపూర్ణ, నిర్మల, అలివేలు, యశోద ,రావులమ్మ, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

చింతపల్లి: అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉడుగుంట్ల రాములు అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీల దీక్ష శిబిరానికి చేరుకొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అంగన్వాడి సమస్యలను పరిష్కరించి వారికి కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల సెక్టార్లోని అంగన్వాడీ టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

చండూర్: అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడీల15 వ రోజు సమ్మె లో బాగంగా చండూర్ తాసిల్దార్ కార్యలయం ముందు వంటాబివార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దోటి



మిర్యాలగూడ

వెంకన్న మాట్లాడుతూ 15 రోజులుగా రాష్ట్రంలో ఏఐటీయూసీ బిసిఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వం పోరాటం చేసే సంఘాల తో చర్చలు జరపకుండ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవటం విచారకరమని అన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చూపకుండా సమ్మె విచ్ఛిన్నం చెయ్యాలను కోవటం తగదు అని అన్నారు. బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు అంగావాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ శోభ,నిర్మల, నాగమణి,భాగ్యలక్ష్మి, పార్వతమ్మ, రజిని, శారద, హైమావతి, కళ్యాణి, కేదారి,జగదీశ్వరి, సునీత, కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె సమంజసమని వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే స్పందించి వారితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చేపట్టిన జీపు జాత సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సమ్మెకు ఐద్వా జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా సేవ చేస్తున్న అంగన్వాడి సిబ్బందికి సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిట్టా సరోజ, భూతమ అరుణ, తుమ్మల పద్మ, బి ఇందిరా, జాల యాదమ్మ పాల్గొన్నారు.

హాలియా : శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్ల ఆయాల సమస్యలు పరిష్కరించకుండా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గారు సచ్చిన తర్వాత బొంద ఖర్చులకు మాత్రమే పెంచుతానని మాట్లాడటం దారుణమని దానికి నిరసనగా మంత్రి గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ ఆగస్టు 18న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులతో చర్చలు జరిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలని స్వయంగా మంత్రిగారే ప్రకటించి జీవోలు మాత్రం టీచర్కు లక్ష ఆయాకి 50 వేలు రావడం బొంద ఖర్చులకు పెంచుతామని చెప్పటం అంగన్వాడీలను తీవ్ర ఆగ్రహానికి గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మన్నెమ్మ, సిఐటియు నాయకులు పోదుల వెంకన్న సుగుణమ్మ,యాదమ్మ, ఫార్విన్స్, సుంధర, శాంత, శారద రజిత, నీలా ఉమా, సుధా, అరుణ,నారాయణమ్మ తదితరులున్నారు

'కొత్తరుణాలు పొందలేక పోతున్నారు'

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని ప్రకటించి కొంతమంది రైతులకు రుణమాఫీ చేసి మరికొంతమంది రైతులకు రుణమాఫీ చేయకపోవడంతో కొత్త రుణాలు పొందేందుకు రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకులలో 200 నుండి 250 మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో రుణమాఫీ అయితదేమో అని ఎదురు చూసిన రైతులు రుణమాఫీ కాకపోవడంతో రుణమాఫీ అయిన లిస్టులలో పేర్లు రాని రైతులు ఎంతోమంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ గాని రైతులకు తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. రైతుల పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యులు వ్యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, సాగర్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన పరిశీలకురాలు నిర్మల

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణం లోని చెన్న కేశవ స్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 69 ను ఓటర్ జాబితా పరిశీలకురాలు కె.నిర్మల జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తో కలిసి సోమవారం సందర్శించారు.ఓటర్ జాబితా లో నమోదు,మార్పులు,చేర్పులు దరఖాస్తు ల గురించి బి.ఎల్. ఓ ను అడిగి తెలుసుకున్నారు.మరణించిన ఓటర్ లను ఓటర్ జాబితా నుండి తొలగింపు చేయాలని, ఈ మేరకు ధృవీకరణ చేయాలని కోరారు.జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్డీఓ రవి,తహశీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రుణ మాఫీ చేయాలంటూ ధర్నా

నవతెలంగాణ-మునుగోడు

రైతుల రుణమాఫీ వెంటనే అమలు చేయాలంటూ మునుగోడు మండలంలోని కొంపెల్లి కెనరా బ్యాంక్‌లో రుణంపొందిన రైతులు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు జాల వెంకన్న యాదవ్, చలమల వెంకటరెడ్డి, ఎంపీటీసీ చాపల మారయ్య మాట్లాడుతూ బ్యాంక్ అధికారులు ప్రతి సంవత్సరం రుణమును రెన్యువల్ చేసుకోవాలని రైతులపై ఒత్తిడి తెచ్చి రుణమును రెన్యువల్ చేసుకున్న రైతులకు రుణమాఫీ కాకుండా రుణం తీసుకున్న నాడు నుండి బ్యాంకు ముఖం చూడని రైతులకు రుణమాఫీ చేయడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే లక్ష రూపాయల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, అయితగోని, కొంపెల్లి, కల్వకుంట్ల, వెల్మ కన్నె గ్రామాల రైతులు ఉన్నారు.

దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించాలి

కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు నరసింహ, బొల్లు రవీంద్ర కుమార్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో 342 ప్రకారంగా దళిత కుటుంబాలకు 101 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నర్సింహ, బొల్లు రవీంద్ర కుమార్ లు డిమాండ్ చేశారు. సోమవారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో నల్లగొండ 2 టౌన్ రూరల్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట అంజయ్య, కోట సైదులు,ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, రాములు, చింత ఎల్లయ్య, దాసరి రాములు, గోలి నరహరి, పోలే ఎల్లయ్య, కోట సైదులు,బచలకురి రాధాకృష్ణ, కట్టెల వెంకన్న ,జాగటి మురళి, పోలే సైదులు, కపల్లి శ్రీను, బుజ్జమ్మ, తెలకపల్లి దాసు, నర్సింహ, గడ్డం నర్సింహ, గండమల్ల వెంకన్న, సుదర్శన్,గిరిబాబు,చింత ఎల్లయ్య ఎల్లమ్మ సువర్ణ సతీష్ పాల్గొన్నారు.

నకిరేకల్: దళితులకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటిపాక కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ ఏఈ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మర్రి వెంకటయ్య, రాచకొండ వెంకట్ గౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెలో ఆశా వర్కర్లు

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండలంలోని పలు గ్రామాల ఆశా వర్కర్లు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు సీఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్ వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సమ్మెలో ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ జంపాల వసంత, సుజాత, తబిత, యాదమ్మ పద్మ సైదాబీ, బాలమణి దుర్గమ్మ కలమ్మ రోజా, విజయ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

నవతెలంగాణ-నిడమనూరు

ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి గుడ్డ సంచులు, గోనె సంచులనే వాడాలని ఎస్ఐ గోపాల్ రావు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వస్తువులూ వడొద్దని ప్రజలకు గుడ్డ సంచులు వాడాలని అవగాహన కల్పించి సంచులను అందించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రుద్రాక్షి నర్సింహ అకిల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటి సత్యపాల్ గొల్లపల్లి ప్రభాకర్ శివ సాయి రామ్ వెంకట్ రవి తదతరులు పాల్గొన్నారు.

కాపురానికి అనుమతించాలంటూ వివాహిత ధర్నా

నవతెలంగాణ-నార్కట్ పల్లి

కాపురానికి అనుమతించాలని కోరుతూ భర్త ఇంటి ముందు భార్య ధర్నా చేసిన ఘటన నార్కట్ పల్లి మండలంలోని కొండపాకోనిగూడెంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం దోమలపల్లికి చెందిన శృతికి 2021లో కొండపాకోనిగూడెం చెందిన జి.రవీందర్ రెడ్డితో పెద్దలు వివాహం జరిపించారు. గత ఏడు నెలలుగా తన భర్త కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధింపులకు గుర్తు చేస్తున్నారు. ఈ విషయమై మహిళ పోలీస్ స్టేషన్ నల్లగొండ లో కూడా ఫిర్యాదు చేసిన న్యాయం జరగకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తనకు న్యాయం చేయాలని ఇంటి ముందు నిరసన చేపట్టిన్నట్లు తెలిపారు.

సబ్సిడీ ధరలకు నిత్యవసరాలు అందించండి

నవతెలంగాణ-నకిరేకల్

కేరళ, తమిళనాడు తరహాలో సబ్సిడీ ధరలకు 14 రకాల నిత్యవసరాలను రేషన్ దుకాణాల ద్వారా అందించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. సోమవారం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న జీప్ జాతను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలే పోయిన వరలక్ష్మి , రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ , జిల్లా సహాయ కార్యదర్శి చిన్నబోయిన నాగమణి , ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ , జిల్లా కమిటీ సభ్యురాలు బౌరోజు ఇందిర , మాజీ ఎంపీపీ సు%శీ%కి మన్నెమ్మ , పొన్నాల శశికళ , రాంపల్లి ఇందిర , దోమలపల్లి విజయ , సైదమ్మ , సోమ నరసమ్మ , మంగమ్మ , పద్మ , లక్ష్మి , ధనమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కోసం రూ.87 కోట్లు మంజూరు

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కోసం సోమవారం రాష్ట్ర ప్రభుత్వం 87 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కు, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు, డ్రైనేజీల, పార్కు ల అభివృద్ధి వాటర్ వర్క్స్ తదితర పనులకు కోసం రూ.55 కోట్లు, డీఈఓ ఆఫీస్ నుండి కేశరాజు పల్లి వరకు మీడియన్ సెంట్రల్ లైటింగ్, చెట్ల పెంపకం కోసం అదనంగా రూ.18 కోట్ల రూపాయలు, వివేకానంద విగ్రహం దగ్గర నుండి పెద్ద బండ వరకు మీడియన్, సెంట్రల్ లైటింగ్, ఫుట్పాత్ ల నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం కొరకు అదనంగా 14 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు.

ఐలమ్మ జయంతిని ఘనంగా రుపుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ జయంతిని తెలంగాణ ప్రజలు సెప్టెంబర్ 26 తేదీన ఘనంగా నిర్వహించాలి అని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు రుద్రారం పెద్దలు ఒక ప్రకటనలో కోరారు. ఐలమ్మ దొరలను ఎదిరించి దున్నేవాడికి భూమి కావాలని పేద ప్రజల వెట్టిచాకిరి నిర్మూలనకై పోరాడిన తెలంగాణ ముద్దుబిడ్డ అని అన్నారు .తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రజక సోదరులు సోదరీమణులు అందరూ ఈ జయంతిని ఘనంగా నిర్వహించాలని కోరారు . ముఖ్యంగా విప్లవ స్ఫూర్తితో పోరాడిన వీరవనితకు సిపిఎం పార్టీ మరియు సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో ఐలమ్మ జయంతిని నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

రైతులకి వెంటనే రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని కోరుతూ నల్గొండ జిల్లా రైతులు సోమవారం జిల్లా కేంద్రంలోని రాష్ట్ర పతి రోడ్డు లో గల కెనరా బ్యాంక్ ముందు పలువురు రైతులు బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్ష లోపు రుణమాఫీ ప్రకటించగా కెనరా బ్యాంక్ లో కొద్ది మంది రైతులకు మాత్రమే రైతు రుణ మాఫి వచ్చిందని బ్యాంక్ అధికారులు పేర్కొంటున్నట్లు తెలిపారు. రైతులు బ్యాంకు అధికారులను వివరాలు అడగగా బ్యాంక్ యాజమాన్యం సమాధానం చెప్పకుండా దుర్భాషలాడార ని తెలిపారు. విషయం అధికారుల దృష్టికి వెళ్లగా బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి వారంలో వారంలో రుణమాఫీ చేపిస్తామని చెప్పడంతో ధర్నాని విరమించారు. ఈ కార్యక్రమం లో రైతులు రొయ్య అంజయ్య, రుద్రాక్ష రవి, ముత్తయ్య, యాదయ్య, లింగయ్య, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

ఆశ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.18,000 నిర్ణయించి అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం లుగా ప్రమోషన్లు కల్పించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) యూనియన్ ఆధ్వర్యంలో తిప్పర్తి మండల పి.హెచ్.సి ముందు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మెను గణేష్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం బిక్షం, సిఐటియు మండల నాయకురాలు మంత్రాల మంగమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ తిప్పర్తి మండల అధ్యక్ష కార్యదర్శులు టి. పార్వతమ్మ, గాదరి పూలమ్మ, నిర్మల, బిక్షవమ్మా ఎల్లమ్మ , మల్లేశ్వరి, దుర్గా వసంత శైలజ,రేణుక, పుష్ప, విజయ, నాగమ్మ, రాజేశ్వరి, నీలమ్మ, సైదమ్మ వెంకటమ్మ, జ్యోతి, పద్మ, చంద్రకళ, రుద్రమ్మ, సుజాత, యాదమ్మ, వసంత, సువర్ణ, సునీత, తిరుమల పాల్గొన్నారు.

నాంపల్లి: ఆశాకార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ నాంపల్లి మండల అధ్యక్షురాలు రామావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత, జిల్లా కమిటీ సభ్యులు కోరే లలిత, సిహెచ్ మమత, ఏదుళ్ళ సునీత , సైదమ్మ, భాగ్యమ్మ, రేణుక, మమత, నాగమణి, లక్ష్మమ్మ, అరుణ, పద్మ, యశోద, అండాలు, కౌసల్య, యాదమ్మ, అనిత, సునంద, విజయలక్ష్మి, నీలిమ, రాధిక, నాగమణి, అనిత, శోభ, జ్యోతి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: ఆశాల సమస్యల పరిష్కరించాలంటూ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బండారి కళావతి, సంధ్య ,సుజాత, ఉషారాణి, భాగ్యమ్మ ,జానకమ్మ, నాగేంద్రమ్మ ,భవాని ,బంగారి ,శాంత, సావిత్రి, రోజాబాయ్, జయమ్మ, కళావతి, పద్మ, నాగలక్ష్మి, నాగమణి, లక్ష్మి, ఝాన్సీ ,పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె చేపడుతామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ప్రమీల, జిల్లా నాయకులు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలంటూ ధర్నా నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, ఆశా నాయకులు విగ్నేశ్వరి, సుజాత ,మణెమ్మ ,కోటమ్మ, కవిత, దేవకమ్మ ,రజిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కులకోసం అక్టోబర్ 5న చలో ఢిల్లీ

ఐద్వా జిల్లాకార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నార్కట్ పల్లి

మహిళా హక్కుల రక్షణ, భద్రత, భరోసాకై అక్టోబర్ 5 నచలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టినట్లు. భారత ప్రజాతంత్ర మహిళా సంఘం. ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి పేర్కొన్నారు. జీపు జాత సోమవారం నార్కట్ పల్లి మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తక్షణమే అమలు చేయాలి,. ధరల పెరుగుదలను నియంత్రించాలి. అని డిమాండ్ చేశారు.ఉపాదిహామి పని 200రోజులు 600 కూలి ఇవ్వాలన్నారు. 125 గజాల ఇంటిజాగ ఇంటి నిర్మాణానికి కేంద్రం 10లక్షలు రాష్ట్రం 5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేద



బడుగు బలహీన వర్గాల కోసం రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు సబ్సిడికి పంపిణీ చేయాలని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం వెంటనే ఇవ్వాలన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి.

'ఒక్క టీఆర్ఎస్ కార్యకర్త కూడా ఇతర పార్టీల్లో చేరలేదు'

నవతెలంగాణ -చింతపల్లి

ఏ ఒక్క టిఆర్ఎస్ కార్యకర్త ఏ పార్టీలో చేరలేదని బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. 100 నుండి 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేపర్లో ప్రకటన మాత్రమే ఇస్తున్నారని, ఒక్కరిని చూపి 100 మందిని చేర్చుకున్నట్లు ఎలా అవుతుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటివరకు సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతుందని ఇది చూసి ప్రతిపక్ష నాయకులు వివిధ పార్టీ నాయకులు తట్టుకోలేకపోతున్నారని వారు అన్నారు. దేశ చరిత్రలో వృద్ధులు వితంతుల వికలాంగుల పెన్షన్లు పెంచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని, ఎన్నో ప్రాజెక్టులు నెలకొల్పి రైతాంగ సంక్షేమం కోసం పోరాడిన ఏకైక వ్యక్తి కెసిఆర్ అని వారన్నారు. ఎంతో కొంత మంది భయభ్రాంతులను చేసి పార్టీలో చేర్చుకోవడం సరైన పద్ధతి కాదని వారన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు బీమా రైతు బంధు లాంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. గత 50 సంవత్సరాల నుండి పరిపాలించిన నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు అభివృద్ధి చేయలేదని వారు అన్నారు. మూడోసారి అత్యధిక మెజార్టీతో రమావత్ రవీంద్ర కుమార్ గారిని గెలిపించి దేవరకొండ ఖిల్లా పైన బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. మూడోసారి గెలిపించుకొని మంత్రిగా దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే శక్తి రామావత్ రవీంద్ర కుమార్ కే ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ నెంబర్ నాదిరి శ్రీశైలం, మైనార్టీ నాయకులు గౌస్ పాషా, పొగాకు చిన్న సోమప్ప, కురుమేటి భీమయ్య, లాల్ మహమ్మద్, షంషుద్దీన్, పొలమోని యాదయ్య,గౌని శ్రీకాంత్, ఎండి నసీరుద్దీన్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట 2
మంగళవారం | సెప్టెంబర్ 26. 2023 | www.navatelangana.com

కోలాటం మహిళలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని మొండిచింతతండా గ్రామంలో కోలాటం వేసే మహిళలకు తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ చీరలను పంపిణీ చేశారు.అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బానోత్ వెంకన్న -సరోజ కుమార్తె పారిశుధ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, మామిడాల గ్రామ సర్పంచ్ బెడుద కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్‌కు ఎమ్మెల్సీ పదవిని ఆమోదించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడు పోతుగంటి వీరాచారి సోమవారం ఒక ప్రకటనలో కోరారు.రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ క్యాబినెట్‌లో చర్చించి కేటాయించడం, ఫైల్ గవర్నర్‌కు పంపారన్నారు.ఆ ఫైల్‌ను గవర్నర్ తిప్పి పంపడమంటే బడుగు,బలహీన వర్గాలను రాజ్యాధికారానికి దూరం చేయడమేనని తెలిపారు.ఇది హేయమైన చర్యగా భావిస్తున్నామని తెలిపారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని పునర్‌పరిశీలించి ఆమోదించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

డీడీ కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

డీడీ కట్టిన ప్రతి ఒక్కరికి గొర్రెలు పంపిణీ చేయాలని,రెండో విడత గొర్రెల పంపిణీ మరింత వేగవంతం చేయాలని,ఎమ్మెల్యేల జోక్యం ఉండొద్దని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయినరవి డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని కేసారం, దాసాయిగూడెం, ఇమామ్‌పేట గ్రామసొసైటీల సమావేశం కేసారంలో సొసైటీ అధ్యక్షులు మెంతపోయిన గంగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో 3500 మంది లబ్దిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలుగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. టేకుమట్ల,పెన్‌పహాడ్, లింగాల, కుడకుడ గ్రామాల్లో కూడా 45 మంది లబ్దిదారులు ఒక్కొక్కరు రూ.43,750 చొప్పున డీడీలు కట్టారన్నారు.బంగారం కుదవబెట్టి అప్పులు తెచ్చి డీడీలు కట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.పంపిణీలో మాత్రం అధికారులు నిర్లక్ష్యం వహించడంతో తమకు గొర్రెలు వస్తాయో..రావోనని ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గొర్రెల పంపిణీలో ఎమ్మెల్యేల, మంత్రుల ప్రమేయం ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైనా రాజకీయ జోక్యం లేకుండా గొర్రెలు పంపిణీ చేయాలని,లేనిపక్షంలో గొల్లకురుమలందర్ని సమీకరించి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ సొసైటీ అధ్యక్షులు మెంతబోయిన గంగయ్య, మన్యం లింగయ్య, గుండెబోయిన లక్ష్మయ్య,మట్టిపల్లి లింగస్వామి, బోయిన సైదులు, సందయ్య, లింగయ్య, లక్ష్మయ్య, శ్రీను, వెంకన్న, కొమ్ములయ్య, బోర సైదులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో ఆశాల సమ్మెబాట

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తమ వెట్టిచాకిరిని ప్రభుత్వం గుర్తించి తమ సమస్యలు పరిష్కరించాలని ఆశాలు సోమవారం నుండి మండలకేంద్రంలో ఆశాల మండల అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. అంతకుముందు తమ డిమాండ్ లతో కూడిన సమ్మె నోటీసును మండల వైద్యాధికారి స్రవంతికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశాలు సబిత, గోవర్ధన, లక్ష్మి, నాగమణి, ఇందిర, సుమలత, నాగలక్ష్మి, గ్రామాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

28 నుండి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 28 నుండి సమ్మె చేస్తున్నట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్‌కు సమ్మె నోటీసును సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నర్సింగుల గీత, చెరుకు ఏకలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెంచిన వేతనాలు చెల్లింపునకు బడ్జెట్ కేటాయించి విడుదల చేయాలని, కొత్త మెనూ బడ్జెట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కోడిగుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, వంటకానికి అవసరమైన గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, మధ్యాహ్న భోజన కార్మిక మండల సంఘం నాయకురాలు షేక్ అమిన, వెంకటమ్మ, ధనలక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో ఎమ్మెల్యే సైదిరెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిఎన్నికల పరిశీలకులు గుండా బ్రహ్మారెడ్డి గురవయ్య షేక్ ఇమ్రాన్ కర్నాటి రామలింగారెడ్డి కోరారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన పట్టణంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో సోమ వారం 32వ బూత్ కమిటీ సమావేశం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కంటే అధిక మెజారిటీతో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె ఎల్ ఎన్ రెడ్డి,అట్లూరి హరిబాబు,నర్సింగ్ వెంకటేశ్వర్లు, పిచ్చయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్,జక్కుల నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్, దొంతిరెడ్డి పద్మ, కౌన్సిలర్లు కొమ్ము శ్రీను ,జక్కుల శంభయ్య, ఓరుగంటి నాగేశ్వరరావు, ములకలపల్లి రాంగోపాల్, సీహెచ్.సౌజన్య, ఫణికుమారి,కుంట సైదులు, దొంతిరెడ్డి నవీన్, తండు సాయిరాం, నరేందర్‌రెడ్డి, ఓర్సు వెంకటేశ్వర్లు, ఎడ్ల విజయ్,తండు హరికృష్ణ,తదితరులు పాల్గొన్నారు.





అర్హులకు సంక్షేమపథకాలందించాలని నిరసన ర్యాలీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మిత్రపక్షాల ఆధ్వర్యంలో అర్హులైన పేదలందరికీ దళిత బంధు,గృహలక్ష్మీ,బీసీబంధు పథకాలను అందించాలని కోరుతూ సోమవారం అంబేద్కర్ విగ్రహం వరకు నిరసనర్యాలీ నిర్వహించారు. మిత్రపక్షాలు, సంఘాల నాయకులు మాట్లాడుతూ అనర్హులు ఇచ్చిన పథకాలను రద్దు చేసి గ్రామసభల ద్వారా ఎంపిక చేసి నిజమైన లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్,అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి ,నర్సింగ్ శ్రీనివాస్, ఎల్లావుల ఆవులయ్య,మద్ది రాజయ్య, మేడబోయిన అంజయ్య, బొల్లం జానయ్య, నున్న అంజయ్య, ఎల్లాంల ఉమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహాఅన్నదానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

వినాయక చతుర్దశి సందర్భంగా చేసిన మహా అన్నదానం సోమవారం దిగ్విజయంగా ముగిసింది.నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గల ఆర్కే కాంప్లెక్స్ ముందు శ్రీ వరసిద్ధి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఎంతో ప్రతిష్టాత్మకంగా గణేష్ నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం 12 క్వింటాళ్ల మహాఅన్న ప్రసాద పంపిణీ ఘనంగా నిర్వహి ంచారు.ఈ కార్యక్ర మంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, ఎస్సై పరమేష్, వైస్‌చైర్మెన్ శ్రీలతరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య అలక సరిత, లలితా భరత్, నాగండ్ల వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు, బోగాల వెంకటరెడ్డి,రాచకొండ దినేష్ , మెట్టు వేణుగోపాల్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మోహన్,వాసు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో తరుచుగా పడుచున్న వర్షాలతో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టి జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, వెంకట్‌రెడ్డితో కలిసి మాట్లాడారు.జిల్లాలో అన్ని జీపీలు,మున్సిపాలిటీలలో రోజువారి పారిశుధ్యపనులు ఎప్పటికప్పుడు జరగాలని, జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా ఉండాలని వైద్యాధికారులను ఆదేశించారు.ప్రజావాణిలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుంచి 49 దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేసి అట్టి దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణిలో ఎక్కువగా భూ సమస్యలకు సబందించి 35, ఇతర శాఖల కి సంబంధించిన 14 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీపీఓ యాదయ్య, సీపీఓ వెంకటేశ్వర్లు, డీఏఓ రామారావు నాయక్,డీహెచ్ఓ శ్రీధర్‌గౌడ్, ఇతర శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



50 వేల మెజార్టీతో గెలవడం ఖాయం



నవతెలంగాణ-చిలుకూరు

కోదాడలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని నల్లగొండ ఎంపీ నల్లమాద ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ మండలకమిటీసమావేశంలో ఆయన మాట్లాడారు.చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బజ్జూరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 300 మంది బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి దేశంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరారన్నారు. గతంలో కోదాడ నియోజకవర్గంలో ఏ ఎమ్మెల్యే చేయని అవినీతి పనులు ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్నాడని ఆరోపించారు.బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, మున్సిపల్ చైర్మెన్ లక్ష్మీనారాయణ తదితరులు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే పని చేయమని తేల్చిచెబుతున్నారన్నారు.ఈ సమావేశంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి, కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి పుల్లారావు,బజ్జూరి రవీందర్‌రెడ్డి, బజ్జూరి ప్రభాకర్‌రెడ్డి,బిట్టు అంతయ్య,రెమిడాల ఆనందరావు, ఎస్‌కె.సొందు, రాయబారపు వెంకటేశ్వర్లు ఆ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయకపోతే ఉద్యమిస్తాం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అక్టోబర్ ఒకటో తేదీ నాటికి సాగర్ ఎడమ కాలువ ద్వారా ఆయకట్టు పరిధిలోని రైతులకు నీటిని విడుదల చేయకపోయినట్లయితే రెండో తేదీ నుండి నేటి విడుదల కోసం రైతులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పస్యా పద్మ హెచ్చరించారు. సోమవారం స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగిన ఆ సంఘం విస్తృతస్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు.ఎడమకాల్వకు శాశ్వతంగా నేటి విడుదల చేసేందుకు మూసీ నదిపై చెక్ డ్యామ్‌లు నిర్మించి లిఫ్టుల ద్వారా అనుసంధానం చేయాలన్నారు.అక్టోబర్ మూడో తారీఖున లకిం పూర్ కేరి దుర్ఘటనకు నిరసనగా జిల్లా కేంద్రంలోనూ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో నిరసనలు నిర్వహించాలన్నారు.అక్టోబర్ 10న అఖిలభారత కిసాన్ సంఘం పిలుపుమేరకు తహసీల్దార్, ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రాలు అందజేయాలన్నారు. సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డ వెంకటయ్య నివేదికను ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రసాద్, రాష్ట్ర కవులు రైతుల సంఘం సహాయకార్యదర్శి నాయకులు పొనుగు పాటి వాసుదేవరావు, పుట్టపాక అంజయ్య, వీరయ్య,గొట్టెముక్కుల కోటి నారాయణ, కత్తి శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి కోటిరెడ్డి, కొప్పుల సురేంద ర్‌రెడ్డి, సాయిల్‌గౌడ్, దొడ్డ పార్వతి, సీహెచ్. అంజయ్య, డి.లక్ష్మి, వీరబాబు,కె.లింగయ్య పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సూర్యాపేట మున్సిపాలిటీ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.ఇక్కడ నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఉత్తమ మున్సిపాలిటీగా పేరుపొందిన సూర్యాపేట ఎక్కడ చూసినా డ్రయినేజీ కాలువల్లో చెత్త పేరకపై, కొన్నిచోట్ల డ్రయినేజీవ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు.ఇందిరమ్మకాలనీ, మానసనగర్, మున్సిపాలిటీ పరిధిలో గల గ్రామపంచాయతీలు చెత్తా చెదారంతో నిండి మురికి కూపాలుగా మారాయి అని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో పేరకపోయిన చెత్త తీయక పోవడం వల్ల దోమలు విపరీతంగా వస్తున్నాయని,మురికివాసనతోటి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కార్యదర్శి ఎర్ర అఖిల్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ,పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు మరసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక, నాయకులు ఏశోబు, సుధాకర్, ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు వాజీద్, పీవైఎల్ నాయకులు పరుశరాం, ఉపేందర్,గౌరమ్మ, లక్ష్మి, బాజీ, శంకరమ్మపద్మ తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపైనా ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

యజ్ఞ యాగాదుల వల్ల లోకం సుభిక్షంగా ఉంటుందని,విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉండాలని రాయినిగూడెం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మానక ఎల్లయ్య స్వామి, ఎలుగూరి వీరయ్యగౌడ్ అన్నారు.సూర్యాపేట పరిధిలోని 11వ వార్డు రాయనిగూడెం గ్రామంలోని కనకదుర్గా భవాని ఆలయ సమీపంలో గల గణేష్ 11వ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎనిమిదవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని దాత పల్లపు భాస్కర్ మౌనిక దంపతుల సహకారంతో నిర్వహించారు.400 మందికి అన్నదానం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లపు వెంకన్న,మానక నారాయణ,పద్మ, రేణుక, మల్లమ్మ,శివాని,భవాని,శ్రావణి,మౌనిక,సైదులు, ఉత్సవకమిటీ సభ్యులుమానకవేణు, మహేష్,తిరుమలేష్,వరుణ్, మానక చరణ్ తేజ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నీళ్లు, నిధులు, నియామకాలే కాంగ్రెస్ లక్ష్యం

- టిపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుంట్ల మంజులరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించుకుంటుందని నీళ్లు, నిధులు, నియామకాలు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుంట్ల మంజులరెడ్డి అన్నారు.సోమవారం స్థానిక సద్దులచెరువు మినీట్యాంక్ బండ్ వద్ద కాంగ్రెస్ పథకాలతో కూడిన 2024 క్యాలెండర్ ఆవిష్కరించి ఆమె మాట్లాడారు.సూర్యాపేట మండలం ఎండ్లపల్లి గ్రామానికి చెందిన తాను విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్‌లో పని చేస్తూ పార్టీ రాష్ట్ర సెక్రెటరీగా, జనరల్ సెక్రెటరీగా పనిచేసి ప్రస్తుతం టీపీసీసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పని చేస్తున్నట్టు తెలిపారు.సూర్యాపేట నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ ప్రజలంతా ఆదరించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిధిజీవన్, సాయితేజ, మోహన్‌చారి, ఎం.నాని, ఇనిగల గోవిందరెడ్డి పాల్గొన్నారు.



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యుగంధర్‌రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.యుగంధర్‌రావు తల్లి గుజ్జపూలమ్మ చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం రామాలయం ప్రాంగణం ముందు ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేకపూజలు చేసి అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, గాజుల యాదగిరి, దేవాలయచైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్,బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు గుణగంటి సంతోష్, అర్చకులు కాటూరి రామాచార్యులు, పూసపెల్లి శ్రీనివాస్, ఎల్లబోయిన భిక్షం, కటకం సూరయ్య, గోపగాని వెంకన్న,మల్లెపాక వెంకన్న ,రవికుమార్, అశోక్, నారాయణ, నాగమల్లు, శివ, ప్రసన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీల వినూత్న నిరసన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట 15 రోజులుగా నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెలో వారు తమ సమస్యలు పరిష్కరించాలని ముక్కు మీద వేలు వేసుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.సమ్మెకు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు షేక్‌యాకుబ్ మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జీలకర పెంటయ్య, నాగరాజు, హుస్సేన్, అంగన్వాడి టీచర్ల సంఘం జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ, అంగన్వాడిలు మంజుల, దుర్గాదేవి, మంగ, లక్ష్మి, లలిత, నీలమ్మ, విజయ, వసంత, జానీబేగం తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్‌ఐస్ సొసైటీ వితరణ

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని యాతవాకిళ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు సోమవారం రాగిజావా తాగేందుకు బౌల్స్‌ను ఓపెన్‌ఐస్ సొసైటీ పంపిణీ చేసి వితరణ చాటుకుంది.ఈకార్యక్రమంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీ నర్సింహారాజు, సొసైటీ వ్యవస్థాపకసభ్యులు మట్టపల్లిరవీందర్, సులువ శ్రీను, రణబోతు శ్రీనివాసరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు వెంకట్రామ్,ఎస్ఎంసీ చైర్మెన్ కుర్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దామన్నకు టికెటివ్వకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ సూర్యాపేటఅసెంబ్లీ టికెట్‌ను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి కేటాయించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఆ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీని 40 ఏండ్లుగా కాపాడుతున్న ఆర్డీఆర్‌కు అధిష్టానం సూర్యాపేట టికెట్ కేటాయించాలని కోరారు.తనలాంటి ఎంతోమంది యువకులకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇచ్చిన దామన్నకు టికెట్ ఇస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు.



గ్రంథాలయ చైర్మెన్‌గా చంద్రమౌళి

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళిని మండల నూతన గ్రంథాలయ చైర్మెన్‌గా ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం నియమించారు.ఈ సందర్భంగా నూతన గ్రంథాలయ చైర్మెన్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంత్రి జగదీశ్‌రెడ్డికి, ఎమ్మెల్యే గాదరికిశోర్ కుమార్‌కు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్ప లయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



నిరుపేదలకు దళితబంధు,గృహలక్ష్మీ పథకాలివ్వాలి

నవతెలంగాణ-నాగారం

అర్హులైన నిరుపేదలకు దళితబంధు, గృహలక్ష్మీ పథకాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వకుండా బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలివ్వడం హేయమైన చర్య అన్నారు.ఒంటరి మహిళలు, వితంతువులకు పెన్షన్లు, సంక్షేమపథకాలు వర్తింప జేయాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండలనాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు, నిర్మల మారయ్య, పాముకుంట్లరాములు,బుర్ర ఎల్లాగౌడ్, మొల్కపురి మహేందర్ పాల్గొన్నారు.

భర్తను కడతేర్చిన భార్య

నవతెలంగాణ-అర్వపల్లి

ప్రియుడితో కలిసి తన భర్తను హత్య చేసిన సంఘటన మండలంలోని నాన్యాతండా ఆవాసం పూజ తండాలో చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నూతనకల్ మండలానికి చెందిన బక్క హేమ్లా తండాకు చెందిన చెందిన గుగులోతు చాంప్ల మండలంలోని నానితండా ఆవాసం బొగ్గుబట్టి వద్ద పని చేస్తున్నాడు.ఆదివారం రాత్రి చాంప్ల భార్య అరుణ, కుమారుడు ధనూష్‌తో కలిసి బొగ్గుబట్టి వద్దకు వచ్చింది.ఈక్రమంలో చాంప్లను అరుణ, తన ప్రియుడు, మరికొందరు కలిసి హత్య చేశారు.మృతుని తలిల జక్కి పోలీసులకు ఫిర్యాదు చేసింది.దీంతో పోలీసులు స్నాడ్‌తో ఘటనాస్థలానికి వచ్చారు.నాగారం సీఐ శివశంకర్, ఎస్సై అంజిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అర్హులందరికీ గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కులవృత్తుల సంక్షేమపథకంలో భాగంగా యాదవులకు ఇచ్చే గొర్రెల పంపిణీ అర్హులైన వారందరికీ అందజేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకట్ రమణకు యాదవసంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.మండలపరిధిలోని లింగంపల్లిలో ప్రభుత్వానికి డీడీలు చెల్లించినప్పటికీ 25 మందికి గొర్రెలను పంపిణీ చేయలేదని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రాజకీయాలకతీతంగా లబ్దిదారులకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు ఉప్పులపాపయ్య యాదవ్, పసువుల అశోక్‌యాదవ్, మర్రు ప్రసాద్‌రావు, వీరబోయిన సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో సోమవారం వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లను మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లక్ష్మణ్, కిషోర్ రెడ్డి,త్రిశూల్, మధు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని హైస్కూల్ ప్రహరీ నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మధు, త్రిశూల్, అంజయ్య, కిషోర్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మెన్‌ను పదవి నుండి తొలగించి బోర్డును ప్రక్షాళన చేయాలి

నవతెలంగాణ -గుండాల

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల రద్దుకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన బాధ్యత వహించి బోర్డు చైర్మెన్‌ను పదవి నుండి తొలగించి బోర్డును ప్రక్షాళన చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటికే రెండుసార్లు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించిన అనంతరం రద్దు కావడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే టీఎస్పీఎస్సీ బోర్డు చైర్మెన్ ను పదవి నుండి తొలగించి నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

జనవాసాల్లోని కంపెనీని తొలగించాలని వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

పట్టణంలోని ఆర్ నగర్‌లోగల బీడీలు , కారం , పసుపు అనే కుటీర పరిశ్రమలను తొలగించాలని సోమవారం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కుటీర పరిశ్రమ వలన చుట్టుప్రక్కల జనాలకు ఆస్తమా , అలర్జీ , దురద , కళ్ళమంట వంటి శారీరక వ్యాధులు వస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయిని నర్సమ్మ , నాయిని కృష్ణ , గుండు బాలమ్మ , కాలేవర్ రాదా బాయి , తాల్లాపల్లి పద్మ , గోవర్ధన్ , సూరనేని మధుసూదన్ రావు , పెంట వరలక్ష్మి , కె.శైలేజ , కె. సుమ , బాలరాజు , కాలేవర్ శ్రీనివాస్ , శ్రీకాంత్ , గుండు క్రిష్ణా , కావ్య , రాజేష్ , కస్తూరి లక్ష్మీనారాయణ , నామల రాజు, నామల వెంకటేష్ , జమున , బోడ జయమ్మ లు పాల్గొన్నారు.



ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన 21 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 14, ఎంప్లాయిమెంట్ శాఖ 3, పంచాయతీరాజ్, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, చేనేత శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

28 నుండి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28వ తేదీ నుండి నిరవదిక సమ్మెలోకి వెళ్లనున్నట్టు సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాల చెల్లించు బడ్జెట్ విడుదల చేయాలని కొత్త మెనూకు బడ్జెట్ కేటాయించాలని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ అక్షయపాత్రకు అప్పచెప్పడానికి విరమిచ్చుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంజమ్మ.సరస్వతి. కవిత. శివమ్మా. సలమ్మ. వెంకటమ్మా. లక్ష్మీ భాయ్. బాగ్యమ్మ. భాగ్య. బొందమ్మ తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ - రాజాపేట

రాజాపేట మండలంలోని బేగంపేటగ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ మెంబర్, ప్రస్తుత వార్డు మెంబర్ మూల రాములు, మూల మల్లేశం, మూల శీను ,మూల హరినాథ్ , సోమవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి ,కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేయడం జరిగింది పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్, గ్రామ అధ్యక్షులు కాసుల భాను, ప్రధాన కార్యదర్శి పెంట గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పట్ల మొండి వైఖరి విడనాడాలి

- **వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ**

నవతెలంగాణ -భువనగిరిరూరల్

అంగన్వాడీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. సోమవారం పట్టణకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం నిరంకుశంగా వ్యవహరించడం సరి కాదన్నారు. ఏళ్ల తరబడిగా ఐసీడీఎస్ సంస్థలో పనిచేస్తూ గ్రామాల్లో పేద విద్యార్థులకు లబ్దిదారులకు పౌష్టికారాన్ని అందించే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు పెరిగిన ధరలకనుకూలంగా కనీస వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామా కుమారి, సిపిఎం పార్టీ మండలడ కార్యదర్శి దయ్యాల నరసింహ, అంజయ్య , వెంకటేశం, టీచర్లు,అయాలు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెకు సమ్మెనువ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంగాదేవి సైదులు మద్దతు తెలిపి మాట్లాడుతూ 15 రోజుల నుంచి అంగన్వాడీ కార్మికులు సమ్మె చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా కాలయాపన చేస్తుందన్నారు. కనీస వేతనం రూ,26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, గుడ్డేటి పాపయ్య,అంగన్వాడీ నాయకురాలు సఫియా బేగం, కే.సుజాత,అరుణ,పార్వతమ్మ,ధనమ్మ,జ్యోతి,మల్లమ్మ, వసంత తదితరులు పాల్గొన్నారు

ఆలేరుటౌన్ : గత 15 రోజుల నుండి అంగన్వాడీ టీచర్లు తమ



న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, జేఏసీతో ప్రభుత్వం చర్చలు జరపాలని , వ్యవసాయ కార్మిక సంఘం ఆలేరు మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జూకంటి పౌలు, బొమ్మ కట్టి లక్ష్మీనారాయణ అన్నారు. ఆలేరు పట్టణంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద దీక్ష చేస్తున్న అంగన్వాడీ టీచర్లకు , వ్యవసాయ కార్మిక సంఘం సోమవారం మద్దతు తెలిపింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బేషరత్తుగా అంగన్వాడీ టీచర్ల న్యాయమైన కోరికలు తీర్చాలని కోరారు. ఈ కర్యక్రమంలో బండ శ్రీనివాస్, కేతవతు లక్ష్మి, పుట్టలరత్నం ,అందే అంజయ్య, మద్దబోయిన ఉప్పలయ్య , అండాలు , చెక్కిల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : రాజపేట మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 15 రోజులు చేరింది సమ్మెలో భాగంగా సోమవారం వర్కర్స్ అండ్ టీచర్స్ మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోభాగ్యలక్ష్మి, శోభారాణి, మాధవి, భూలక్ష్మి, భారతి ,చంద్రకళ ,రజిత , గిరెడ్డి పద్మ విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మెనుప్రారంభం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్ల సమ్మెను సోమవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నాయని, యేళ్ల తరబడిగా ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సదుపాయాలు అందించడం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు పోవడంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారని, దేశవ్యాప్తంగా వచ్చిన కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని ఆశలకు ఫిక్స్ వేతనం, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, బీమా సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఇతర పనులను అదనంగా చేయించకూడదని సమస్యలను పరిష్కారం



చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, మండల అధ్యక్షురాలు జ్యోతి, భువనగిరి మండలంలో ఉన్న ఆశ వర్కర్లు గుట్ట మండల ఆశ వర్కర్లు, భువనగిరి టౌన్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గ్రూప్-1 రద్దుకు పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

గ్రూప్ -1 పరీక్ష, టీఎస్‌పీఎస్‌సీ రద్దుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా రద్దయిందని, బోర్డు సభ్యులపై చర్యలు ప్రభుత్వం తీసుకోలేదని తెలిపారు. పేపర్ లీకేజీ పై విచారణ సాగుతుండగానే తిరిగి గత జూన్ 11న పరీక్ష నిర్వహించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో నిర్వహణలో లోపాలు ఉన్నాయని గ్రూప్-1 పరీక్షను హైకోర్టు రద్దు చేసిందన్నారు. లక్షలాది మంది అభ్యర్థులు సమయంతో పాటు ఆర్థికంగా నష్టపోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమర్థవంతమైన బోర్డును ఏర్పాటు చేసి పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కందుల. నాగరాజు,ఉపాధ్యక్షులు కంతి. విక్రమ్ , సభ్యులు కాముని. ప్రణయ్,శివ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దీన్ దయాల్ శర్మ జయంతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రాష్ట్ర ధర్మ, పాంచజన్య స్వదేశ్ పత్రికల వ్యవస్థాపకులు, రచయిత,జర్నలిస్టు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆలేరు పట్టణంలో సోమవారం చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జహంగీర్, కె. రాజు, జె. సిద్ధులు,పి. శ్రీనివాస్,కళ్లెం. రాజు, కె. మురళి, ఎన్. గంగేష్, పత్తి. రాములు, నరసింహారెడ్డి,వడ్డెమాను. కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలకు వెంటనే వడ్డీ డబ్బులు అందించాలి

- **ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి**

నవతెలంగాణ- రామన్నపేట

ప్రభుత్వం పొదుపు గ్రూపులకు చెల్లించాల్సిన వడ్డీని వెంటనే వారి అకౌంట్‌లో జమ చేయాలని ప్రజా పోరాట సమితిరాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకట్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ పొదుపు సంఘాల మహిళలను రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు లేని చెక్కులను ఇచ్చిన మోసం విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాలకు డబ్బులు లేని చెక్కులను ఇచ్చిన కెసిఆర్ ప్రభుత్వం వెంటనే అన్ని బ్యాంకులలో డబ్బులు వేసి పొదుపు సంఘాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. పొదుపు మహిళలకు అప్పులైనా మాఫీ చేయాలి లేదా ప్రతి మహిళకు 2 లక్షల రూపాయలు అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు పెన్షన్స్ అమలు చేసే అభయాస్తాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వరికల్ గోపాల్, నాయకులు బొడ్డుపల్లి కాడయ్య, జంగిలి యాదయ్య, శ్రవణ్, ప్రదీప్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, పెంచిన వేతనాలు వెంటనే వారి అకౌంట్ లలో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవదిక సమ్మెలో భాగంగా 5వ రోజు కలెక్టరేట్ ఎదుట వంటావార్పు చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నిర్మల, సంధ్య, లక్ష్మీ, స్వప్న, శ్యామ్, అనసూర్య, వాణి, కృష్ణవేణి, లలిత లు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీల 101 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో ఎస్సీ,ఎస్టీల ఉచిత విద్యుత్తు 101 యూనిట్ల వరకు విద్యుత్తుపై ఇచ్చిన జీవో 342 ప్రకారంగా ఉచితంగా ఇవ్వాలని,ఎస్సీ,ఎస్టీలకు అవగాహన కల్పించాలని కుల వివక్ష పోరాట సమితి మండల కన్వీనర్ పాసగండ్ల లింగస్వామికోరారు. సోమవారం స్థానిక కరెంట్ ఏఈని కలిసి వినతి పత్రం అందజేశారు. .101 యూనిట్లు ఉచితంగా ఇస్తున్న విద్యుత్తును ఎస్సీ,ఎస్టీలకు గ్రామ గ్రామాన అవగాహన కల్పించాలని విద్యుత్ అధికారులను కోరారు.

ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- వలిగొండరూరల్

మండలంలోని నర్సాయగూడెంకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంద్ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని హైదారాబాద్ ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నర్సాయగూడెం గ్రామ అభివృద్ధిలో భాగంగా స్మశానవాటిక, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా అందుకు ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మల దామోదర్, తుమ్మల సంతోష్, శ్రీనివాస్, కాటా బాలరాజు, పసలబాలస్వామి, మాదాను బాలశౌరి, పసల చిన్నయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు గా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది రవీందర్ గౌడ్ ఆదివారం ఎన్నికయ్యారు .మోటకొండూర్ మండలం నుంచిఉపాధ్యక్షులుగా ,బొట్ల. శ్రీనివాస్,కంకటి. నరేష్ గౌడ్,నల్ల. జహంగీర్,బోట్ల. పాండు,సెక్రటరీ జనరల్ గా యంపల్ల. సునీల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా , దూసరి .గణేష్, సొంటెం, ప్రవీణ్ ,జివిలికపల్లి. వెంకట్ , కాసుల. లవణ్ రెడ్డి, కాదురి .ఎల్లెందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా అంబాల. హరిష్, కార్యదర్శులు గా యం. డి .బాజీ ,బబ్బూరి. క్రాంతి, క్యాసగల్ల , శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు గాఆడెపు .మహేష్,మంత్రి స్వామి. కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

బాలం బాలయ్య వర్ధంతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం ఎల్లంబాయి గ్రామంలో సీపీఐ(ఎం) కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బాలం బాలయ్య 12వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు నరసింహ, మండలం కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు భావాలకు అనుకూలంగా పనిచేసిన వ్యక్తి బాలయ్య అని కొనియాడారు.అనంతరం బాలం బాలయ్య వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. బాలయ్య కుటుంబ సభ్యులు బాలం సంతోష్,విగ్నేష్,పవన్, లింగస్వామి ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకుడు కొంతం శ్రీనివాస్ రెడ్డి,చంద్రయ్య,శ్రవణ్,విక్రమ్ శ్రీశైలం,ఐలయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

దిగజారిన విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని, విద్యా సామర్థ్యాలు అందించడం-ప్రభుత్వ చట్టబద్ధ బాధ్యత గా గుర్తించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యా సామర్థ్యాల ఉద్యమం జిల్లా కో- కన్వీనర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలలో మొత్తం 290 పాయింట్లకు 100 పాయింట్లతో దేశంలో ఉన్న 748 జిల్లాలకు గాను 697 వ స్థానంలో నిలవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సామాజిక వర్గాల వారీగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు ఎక్కువ ఆందోళనకరంగా ఉన్నాయని, ఎస్సీ విద్యార్థులు 28 నుండి 51 శాతం, ఎస్టీ విద్యార్థులు 27 నుండి 43 శాతం, మరియు బీసీ విద్యార్థులు 28 నుండి 48 శాతం మాత్రమే విద్యా సామర్థ్యాలు కలిగి ఉన్నారని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించే గ్యారంటీ ప్రభుత్వం చట్ట బద్ధ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బొక్క రాంబాయి, విద్యా సామర్థ్యాల ఉద్యమం జిల్లా నాయకులు వెల్లంకి పురుషోత్తం రెడ్డి లు పాల్గొన్నారు

అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులుకొండమడుగు నరసింహ**



నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద దళితులకు ఇస్తామన్న దళిత బంధు వెంటనే అమలు చేయాలని , రాజకీయాలతో సంబంధం లేకుండా లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ముస్యాలపల్లి శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ దళిత బంధు పథకంలో లబ్దిదారుల ఎంపిక విషయంలో గ్రామంలో ఒకరిద్దరి బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే ఇస్తామనడం సరికాదన్నారు. గ్రామంలో 52 దళిత కుటుంబాలు ఉండగా ఒకరిద్దరు బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు ఇచ్చి చేతులు దులుపుకుంటుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు ,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మంజులకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, అన్నంపట్ల కృష్ణ, మాజీ మండల కమిటీ సభ్యులు వడ్డెబోయిన వెంకటేష్ ,శాఖా కార్యదర్శి కళ్లెం లక్ష్మీ నరసయ్య, పసునాది రామచందర్, పసునాది నాగరాజు, పసనాది దేవయ్య, గంటపాక లక్ష్మయ్య గంటపాక కుమారు ,పి. పెద్ద స్వామి, పి. చిన్న ఉప్పలయ్య ,పి. బుచ్చమ్మ ,గంటపాక లక్ష్మి పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడును విడుదలచేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రాజ్యాంగ అవగాహన కల్పించి నారా చంద్రబాబునాయుడును విడుదల చేయాలని కోరుతూ సోమవారం టీడీపీ మండల అధ్యక్షులు ఎమ్‌డి.హన్నూబాయి ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని వలిగొండ రోడ్డులోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం హన్నూబాయి మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 14 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకునిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడును అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాజ్యాంగంపై అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఇలానే ఉంటుందని జగన్మోహన్‌రెడ్డిని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ భువనగిరి పార్లమెంట్ కార్యదర్శి సిలివేరు నర్సింహా, నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, గుమ్మడి అంజిరెడ్డి, మారగోని అశోక్‌గౌడ్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్‌డి.వహీద్, సుంకరి జంగయ్యగౌడ్, తడక కోటేశ్వర్, బత్తుల శ్రీను, అంతటి కిష్టయ్య, చిరగోని బిక్షపతి పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషకార వారోత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషకార వారోత్సవాలు,సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏలువర్తి యాదగిరి గర్భిణీ స్త్రీలకు చీరలు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీఓ శైలజ మాట్లాడుతూ గర్భిణులు ప్రతిరోజు గుడ్లు,పోషకాహారం తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల అంగన్వాడీ టీచర్లు,గర్భిణులు తదితరులు పాల్గొన్నారు

స్వీపర్స్‌ను రెగ్యులర్ చేయాలి

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం**

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ప్రభుత్వ కార్యాలయాలలో గత 40 ఏండ్లుగా పనిచేస్తున్న స్వీపర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పెరిగిన ధరలకనుగుణంగా రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.35 నుండి 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్వీపర్స్ వరకు వేతనం ఫిక్స్ లేదని, వారి పేరు మీద కనీసం వేతనం రావడం లేదని వెంటనే రికార్డ్ లో వారి పేర్లు వచ్చే విధంగా చూడాలని నెలనెలా వేతనాలు ఇవ్వాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు కౌసల్య ,కార్యదర్శి లక్ష్మమ్మ, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మీ ,కోశాధికారి తేజ, సహాయ కార్యదర్శి లక్ష్మిలు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన రైతులు సోమవారం సబ్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు కరెంటు ఇస్తుందని చెబుతున్నప్పటికీ వాస్తవంగా రోజుకు 12 గంటల కరెంటు ఇస్తున్నారని చౌటుప్పల్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన రైతులు ధర్నాకు దిగారు.చౌటుప్పల్ డివిజన్ డిఈ దీనిపై స్పందించగా వాస్తవంగా 12 గంటల కరెంటు ప్రభుత్వం ఇస్తున్నది అని చెప్పారు.కానీ రైతులు పండించిన పంట ఎండిపోయే పరిస్థితి ఉన్నది కనీసం ఈ నెల రోజులు పాటు 24 గంటలు కరెంటు



ఇవ్వాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో గుర్రం మోహన్ రెడ్డి,పాటి మల్లారెడ్డి,పద్మా రెడ్డి,గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఆల్మాసిపేట శంకరయ్య, రాసాల ఐలయ్య,రాసాల జంగయ్య, కొయ్యడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-అడ్డగుడూర్

ప్రతి పేదింటి బిడ్డకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తుంగతుర్తి శాసన సభ్యులు ఎమ్మెల్యేడాక్టర్ గాధరి కిషోర్ కుమార్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం రూ:18 కోట్లతో నిర్మితమైన శాలిగౌరారం అడ్డగూడూరు మధ్యలో ఉన్న మానాయికుంట బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు,రైతు బీమా, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ , గృహలక్ష్మి , బీసీ బంధు, దళిత బంధు లాంటి సంక్షేమ పథకాలు భారతదేశంలో ఉన్న ఏ రాష్ట్రాలు కూడా అమలు చేయలేదని అన్నారు, కేవలం తెలంగాణలోనే ఇలాంటి సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య , బీర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, జడ్పిటిసి



శ్రీరాముల జ్యోతి అయోధ్య, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, మాజీ ఎంపీటీసీ జనార్దన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, అడ్డగూడూరు మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాలెంల అరవింద్, పయ్యావుల రమేష్, మందుల కిరణ్, బాలెంల సాగర్, బాలెంల నరేందర్, వివిధ గ్రామాల నుండి వచ్చిన బిఆర్ఎస్ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన అయోధ్య యాదవ్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవ్ , యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్ యాదవ్ లు సచివాలయంలో పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ నీ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి జగదీశ్వర్ రెడ్డిని , కార్పొరేషన్ చైర్మన్ లను కలిశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్ యాదవ్, నూతనంగా పదవుల స్వీకరించినందున వారిని పలువురు ప్రముఖులు సన్మానంతో శు భాకాంక్షలు తెలియజేశారు .

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం నేడు మహా ధర్నా

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ మంగళవారం ఉదయము 10 గంటలకు, ఆలేరు రైల్వే గేటు వద్ద, రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

ఇస్రో విజ్ఞాన యాత్రకు బయలుదేరిన ట్రినిటీ విద్యార్థులు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు సోమవారం ఇస్రో విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరినట్టు ట్రినిటీ స్కూల్ ఛైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విహార యాత్రలో వివిధ ప్రదేశాలను చూడడం వల్ల ఈ యాత్ర విద్యార్థులకు ప్రయోగశాల వలె ఉపయోగపడు తుందన్నారు. వివిధ ప్రదేశాల్లో తిరగడం వల్ల విద్యార్థులకు విజ్ఞానం, మేధస్సు పెరుగుతుందని తెలిపారు.

యువ సిరీస్ ట్రోఫీకి ఎంపికైన సాయి కిరణ్, కోటేష్

- తమిళనాడు మధురై లో జరుగుతున్న ట్రోఫీకి ఎంపికైన

తుంగతుర్తి గ్రామ క్రీడాకారులు

పెద్దవూర:తమిళనాడు లోని మదురై లో జరుగనున్న యువ సిరీస్ ట్రోఫీకీ మండలం లోని తుంగతుర్తి గ్రామానికి చెందిన దుగ్యాల సాయికిరణ్, కుంటి గొర్ల కోటేష్ఎంపికకావడం తో గ్రాస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా కబడ్డీ కోచ్ పల్లెబోయినసత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ తమిళనాడు మధురైలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 27 వరకు జరుగుతున్న కబడ్డీ యువ సిరీస్ కి మన గ్రామ క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎంపికైనక్రీడాకారులకు సాయికిరణ్, కోటేష్ లకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా కబడ్డీ క్రీడల్లో సహకరించిన నల్గొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.భూలోకరావు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాటి కర్తయ్య, చత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ నల్గొండ బొమ్మ పాల గిరిబాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులలో ఉన్న క్రమశిక్షణకు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి కబడ్డీ స్కిల్స్ ని నేర్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వంపై ప్రజలకు అసంతృప్తి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాలో దళిత బంధు,బీసీబంధు, మైనారిటీ లకు లక్ష రూపాయలు గృహలక్ష్మి మొదలగు పథకాల ఎంపికలో గ్రామ సభల ప్రమేయం లేకపోవడం,పారదర్శకత లోపించడం,బి.ఆర్.యస్ కార్యకర్తలకు ప్రాధాన్యతఇవ్వడం లాంటి విషయాలపై ప్రజల్లో అసంతృప్తి ఆగ్రహం వ్యక్తమౌతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలిపారు. కొన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ధర్నా,రాస్తారోకోలు,నిరసనలు చేస్తున్నారని తెలిపారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలోపార్టీ ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరసన దీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కేంద్రం నాయకత్వం తో పాటు భువనగిరి పట్టణ, మండల కమిటీసభ్యులు,కార్యకర్తలు మిగతా మండలాల నుండి నాయకత్వం హాజరు కావాలని పేర్కొన్నారు. దీక్ష రైతు బజార్ వద్ద ఉదయం10గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఓటర్ దరఖాస్తులను మార్గదర్శకాలకు లోబడి వేగంగా పరిష్కరించాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



ఓటరు దరఖాస్తులను మార్గదర్శకాలకు లోబడి వేగంగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. సోమవారం ఆయన రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, రెండవ ఓటరు జాబితా సవరణ పెండింగ్ దరఖాస్తులు, జిల్లా ఎన్నికల ప్రణాళిక రూపకల్పన, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి పి అమరేందర్, ఎసిపి శివరాంరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ సునంద, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా రవాణా అధికారి సురేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా యువజన అధికారి ధనుంజయ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శేఖర్ రెడ్డి, నాగలక్ష్మి, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా ఫైర్ ఆఫీసర్ అశోక్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, తహశీల్దార్లు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

పాముకాటుకు గురైన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవ తెలంగాణ భువనగిరి రూరల్



మిషన్ భగీరథలో పనిచేస్తూ పాము కాటుకు గురైన కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపట్టారు. సోమవారం నోటికి నల్ల రిబ్బన్ ధరించిమౌన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న అనాజీపూరం గ్రామ వాసి స్వామిని పాము కాటు వేయడంతో కాలు శరీరం పాడై పోయిందని తిరిగి బాగుచేపించుకోడం కోసం ఖర్చు బరించే స్థితిలో కుటుంబం లేదన్నారు. సంవత్సరం గడుస్తున్న నేటికి ఆదుకోవడం లేదని, ఇప్పటికైనా ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రాత్రి వేళలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు టార్చ్ లైట్ ఇవ్వాలనీ ప్రమాదాల నుండి కాపాడాలని, సేఫ్టీ మేజర్స్ ఇవ్వాలని పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం,నాయకులు ఎం.ప్రసాద్ , రమేష్ , కృష్ణ , సంపత్ కుమార్, మహేష్ , యాదగిరి, కర్ణకార్, అశోక్, భాస్కర్ , మహేందర్, ఏస్ జంగయ్య, సురేష్ లు పాల్గొన్నారు.

కుటుంబ బాధ్యత ఉంటుందనే ఆడబిడ్డల పేరున గృహలక్ష్మి

- కాంగ్రెస్ ఆరు స్కీముల అమలుకు రూ.3 లక్షల కోట్లు కావాలి
- నమ్మి మోసపోయి గోస పడొద్దు
- తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ- మోత్కూర్



ఆడబిడ్డలకు కుటుంబ బాధ్యత ఉంటుందనే సీఎం కేసీఆర్ వారి పేరునే గృహలక్ష్మి పథకం అమలుచేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. గృహలక్ష్మి పథకంలో ఇళ్లు మంజూరైనమోత్కూరు మండలంలో 127 మందికి, మున్సిపాలిటీలో 136 మంది లబ్దిదారులకు సోమవారం మోత్కూరులో ఆయన ప్రొసిడింగ్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందున్న ప్రభుత్వాలు ఇళ్లు కట్టుకుంటే ఏదో ఏ లక్ష రూపాయలు ఇస్తే ఆ ఇళ్లలో కూడా చాలా అవినీతి జరిగిందని, ఎన్నో ఫిర్యాదులు రావడంతో తుంగతుర్తి నియోజకవర్గంలో సీబీడీ విచారణ జరిగిందని, ఇలాంటి వాటిన్నింటిని దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ ప్రభుత్వ జాగల్లో ప్రభుత్వమే డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఆలోచన చేసి డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రకటించి మేనిఫెస్టోలో పెట్టారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా, మేనిఫెస్టోలో పెట్టకుండా అమలు చేసిన కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతు బంధు, రైతు బీమా, గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ లాంటి పథకాల్లానే డబుల్ బెడ్ రూం ఇళ్లు కూడా కట్టించి ఇవ్వాలని భావించగా ఆస్థాయిలో వాటిని ముందుకు తీసుకెళ్లలేకపోయామని, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆలోచన చేస్తే స్వంత జాగ ఉండి వాళ్లే కట్టుకుంటే రూ.3 లక్షలు సాయం చేద్దామని చెప్పి గృహలక్ష్మి పథకం ప్రకటించారని, రూ.3 లక్షలు సరిపోనప్పటికీ ఐదో, పదో కలుపుకుని కట్టుకుంటారని, అది కూడా ఆడ బిడ్డ పేరునే ఇస్తే కుటుంబ బాధ్యత ఉండి ఆ ఇల్లునిలబడుతుందని భావించి పథకం ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసుకుని సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు ఇస్తామని చెప్పారని, మొదటి విడత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారులను ఎంపిక చేశారని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అన్నారు. దళిత బంధు కూడా నియోజకవర్గానికి 1100 యూనిట్లు ఇస్తే నియోజకవర్గంలోని మొత్తం దళిత జనాభాను దృష్టిలో పెట్టుకుని లబ్దిదారులను ఎంపిక చేస్తున్నామని, దశలవారీగా కొందరికి ఆరు నెలలకు, మరి కొందరికి ఏడాదికో రావచ్చని, కానీ అందరికీ దళితబంధు అయినా, బీసీ బంధు, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మీ ఏ పథకమైనా వస్తుందన్నారు. అర్హులను కాదని, బీఆర్ఎస్ వాళ్లనే ఎంపిక చేస్తున్నారని కొందరు అంటున్నారని, అర్హులైన లబ్దిదారుల్లో బీఆర్ఎస్ వాళ్లు ఉండరా అని, బీఆర్ఎస్ కార్యకర్తలు అయితే వారికి పథకాలు ఇవ్వవద్దా అని ప్రశ్నించారు. నిన్న మొన్న కొంత మంది ఆరు పథకాలేవో ప్రకటించారని, ఆరు పథకాలు తెలంగాణలో ప్రకటిస్తే మీరు అధికారంలో ఉన్న రాజస్థాన్, చత్తీస్ ఘడ్, కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని, ఆరు పథకాలు అర్హులైన వారికి అమలు చేయాలంటే ఏడాదికి రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేయాలన్నారు. రాష్ట్ర బడ్జెటే రూ.2.70 లక్షల కోట్లని, అది సాధ్యమయ్యేది కాదని, నమ్మి మోసపోతే ఎన్నికల్లో గట్టెక్కి అవతల పడితే మన బతుకులు బాగు చేసేవాడే ఉండడని తెలిపారు. 14 ఏళ్ల పోరాడి సాధించుకున్న తెలంగాణను ఎవడో ఊసుగండ్లోని చేతిలో పెడితే వాడి కళ్లలో ఊసు తీసుకోవడం తప్పితే సంక్షేమం, అభివృద్ధి చేసే పరిస్థితి ఉండదని, అవినీతి, అక్రమాలు పెరిగి మన బతుకులు ఆగమైతయని కేసీఆర్ పోటీ చేస్తే ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని, దాంతోనే నేటి వరకు రాష్ట్రం సుభిక్షంగా ఉందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే కేసీఆర్ నే గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోమల్లు, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18 వేల వేతనం అమలు చేయాలి



- నిరవధిక సమ్మెను ప్రారంభించిన సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-దేవరకొండ

వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం ముందు ఆశా వర్కర్ల సమ్మెను ప్రారంభిస్తూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా. మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు ,రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం. ఆన్లైన్ పనిచేయడం. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. వీటితోపాటు గర్భిని, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు . కరోనా మహమ్మారి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును ప్రకటించారన్నారు .ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు వేతన నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు . నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న , ఈ పరిస్థితుల్లో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఆశల పారితోషకాలను 18వేల కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించ కూడదన్నారు. టీబి , లెప్రసీ. కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.లెప్రసి సర్వేలో వస్తున్న ఇబ్బందులను పరిష్కరించాలని, వాలంటరీలను ఏర్పాటు చేయాలని ఆశలకు పని భారం తగ్గిం చి, జాబ్ చార్టును విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమ్మె వల్ల ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, జిల్లా నాయకులు నాగటి నాగరాజు, రైతు సంఘం జిల్లా నాయకులు బిజిలి లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శైలు, చిట్టి ,విమల, విజయ, లలిత, అంజమ్మ ,మంజుల వెంకటమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

దీపం చీకటిని తొలగిస్తుంది... జ్ఞానాన్ని ప్రసాదిస్తుంది



- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

దీపం చీకటిని తొలగిస్తుంది...జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం చౌటుప్పల్ కాంప్లెక్స్ లో ప్రతిష్ఠించిన గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సహస్ర దీపారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దీపాజ్యోతి ప్రజ్వలన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, గట్టుప్పల్ సర్పంచ్ ఇడెం రోజ, డాక్టర్ శ్వేతప్రియాంక, ఇడెం కైలాసం, గోశిక కరుణాకర్, బద్దం లింగారెడ్డి, మసరం యాదగిరి, గోళి యాదగిరి, గోశిక పాండు, మల్లేశం, విష్ణు, లక్ష్మమ్మ, రవ్వ విజయ్, మహేందర్, కోడి వనిత, గోశిక సుమతి, శాంతి, శమంతి, కొండ యాదగిరి, పున్న సత్యనారాయణ, పొట్టబత్తిని రవి, గంజి రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్,బీజేపీలకు డిపాజిట్లు కూడా రావు

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



సీఎం కేసీఆర్ సారథ్యంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఆయన అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, దసరా నుండి విద్యార్థులకు అల్పాహారం అందచేస్తున్నట్టుతెలిపారు. ఇప్పటికే విద్యార్థులకు రాగిజావ అందచేస్తున్నట్లు గుర్తు చేశారు. కేవలం విద్యారంగంలోనే కాక ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అందుకొరకు పల్లెల్లో పల్లె దవాఖానలు ఏర్పాటు చేశామని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి ప్రత్యేక నిధులతో మండలంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఈ సందర్భంగా అన్నిశాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.మిషన్ భగీరథ నీరు తమ గ్రామంలో రావడం లేదని పొట్లపహాడ్ సర్పంచ్ రామినేని పుష్పమ్మ, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కావాలని ధర్మపురం సర్పంచ్ నెమ్మాది నగేష్ సభదృష్టికి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏఓ కృష్ణసందీప్, పంచాయతీరాజ్ ఏఈ గోపినాయక్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్‌నాయక్, మండల పశు వైద్యాధికారి బాల్తు శ్రీజ, హార్టికల్చర్ అధికారి కన్న జగన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేకచట్టం తీసుకురావాలి

- ఐజేయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



జర్నలిస్టులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, వారి రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఐజేయూ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి అన్నారు సోమవారం హుజూర్‌నగర్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో పాట్నాచత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చి అమలు చేస్తున్నాయన్నారు అదేవిధంగా దేశం లోని అన్ని రాష్ట్రాలు కూడా ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి జర్నలిస్టులకు రక్షణ కల్పించాలన్నారు జర్నలిస్టుల రక్షణ చట్టాలు చేసే బాధ్యత కేంద్రాన్ని అన్నారు దేశంలో రాను రాను జర్నలిస్టుల స్వేచ్ఛ హరించకపోతుందన్నారు పొరుగుదేశాల కంటే భారతదేశం లో పత్రిక స్వేచ్ఛ గణనీయంగా తగ్గిపోయిందన్నారు అక్టోబర్ రెండు న గాంధీ జయంతి సందర్భంగా ఢిల్లీలో జర్నలిస్టుల సమస్యపై నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు జర్నలిస్టులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విషయంలోసుప్రీంకోర్టు ఇళ్ల స్థలాల విషయంలో తీర్పు చెప్పిన రాష్ట్రాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయన్నారు ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తుందన్నారు అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు జర్నలిస్టులు పిల్లలమర్రి శ్రీనివాస్ బసవోజు శ్రీనివాస చారి శేషం రాజు దేవరం రామిరెడ్డి కే అంజయ్య చిట్టిపోతుల రమేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి



నవతెలంగాణ -చిట్యాల టౌన్

మహిళల సమస్యల పరిష్కారంకోసం ఐక్యంగా ఉద్యమించాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి మహిళలకు విజ్ఞప్తి చేశారు .చిట్యాల మండల కేంద్రంలో ఐద్వా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జీపు యాత్రలో పాల్గొని ఆమె మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వలన సామాన్య కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధిక ధరలు తగ్గించి, రేషన్ షాపుల ద్వారా పద్నాలుగు రకాల నిత్యావసర వస్తువులు పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.జిట్ట సరోజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు తుమ్మల పద్మ, బి ఇందిరా, నాగమణి, లక్ష్మమ్మ యాదమ్మ అండాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
5
మంగళవారం | సెప్టెంబర్ 26,2023 | www.navatelangana.com

.ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ- నకిరేకల్



నల్లగొండ ఎంపీ ఏఐసిసి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సభ్యులు నల మాద ఉత్తంకుమార్ రెడ్డిని టి పి సి సి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ హుజూర్నగర్ క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మైనంపల్లిని కలిసిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ- ఆలేరు టౌన్




ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నటువంటి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని, హైదరాబాదులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆలేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ కుడుదుల నగేష్ సికింద్రాబాద్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహతో ఆలేరు మాజీ ఎమ్మెల్యే జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలోకి ఆహ్వానించారు.

సొంతగూటికి చేరిన కుంభం

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. 2019 సంవత్సరం ఎన్నికలలో బీఆర్ఎస్ నుంచి పైళ్ల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఢీఅంటేఢీ అనే రీతిలో రాజకీయం కొనసాగింది. కుంభ అనిల్ కుమార్ రెడ్డికి అప్పట్లో సరియైన అనుచరుగలం లేకపోవడంతో కొద్దిపాటి తేడాతో ఓడిపోయారు. కానీ ప్రస్తుతం ప్రభుత్వ వ్యతిరేకత ఓటు బ్యాంకు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే అవకాశాలున్నాయి. సీఎం కేసీఆర్ చేసిన సర్వేలో కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యేగా గెలుపొందే అవకాశాలు ఉన్నాయని తెలియడంతో అదిష్టానం రంగంలోకి దిగి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నట్లు చర్చ కొనసాగుతుంది.

బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

సుమారు రెండు నెలల క్రితం భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు భువనగిరిలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ నెల రోజులపాటు ప్రజలతో మమేకమై ప్రజలతో గడిపాడు. అనంతరం కుంబం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో పైళ్ల శేఖర్ రెడ్డి విజయం పై ధీమాగా ఉన్నారు. ప్రజలతో గడిపే సమయాన్ని తగ్గించారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో గత రెండు నెలలుగా విస్తృతస్థాయిలో చర్చ కొనసాగుతుంది.

కుంభంతో కొనసాగుతున్న రేవంత్ రెడ్డి మంతనాలు

సునీల్ అండ్ కొనుగోలు టీంలో భువనగిరి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచే అవకాశాలు కుంభ అనిల్ కుమార్ రెడ్డికి ఉన్నాయని రిపోర్టు అందడంతో స్వయంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రంగంలోకి దిగి జూబ్లీహిల్స్ లోని కుమార్ అనిల్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు.

కుంభం ఇంటికి చేరుకున్న అనుచరులు

కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఇంటికి ఆయన అనుచరులు భారీగా చేరుకున్నారు. కుంభ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీ పోయినప్పటికీ ఆయనకు ప్రజాక్షేత్రంలో ఆదరణ తగ్గలేదని , మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. అధిష్టానం మంతనాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోగతంతో కుంభం సొంతగూటికి చేరాడు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కుంభం సొంతగూటికి చేరుకోవడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య బిగ్ ఫైట్ జరగనుంది.

రాజగోపాల్ రెడ్డి మళ్లీ సొంతగూటికి వస్తారా..?

- పార్టీ కార్యక్రమాలకు దూరం
- ఆయన వ్యూహం, మౌనం వెనుక అంతర్యం ఏంటి..?

నవతెలంగాణ-చండూరు



అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఎప్పుడు ఏ క్షణమో అంటూ వార్తలు వినపడుతున్న తరుణంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలోనే ఉంటారా... లేక తిరిగి తన సొంత గూటికి కాంగ్రెస్ కు వస్తారా అని మునుగోడు నియోజకవర్గ కార్యకర్తలలో సందిగ్ధం నెలకొంది. ఏం తోచని స్థితిలో బీజేపీలోను,కాంగ్రెస్లోనూ కార్యకర్తలు నలుగు ఉన్నచోట ఇదే మాటలు వినబడుతున్నాయి. ఎన్నికల యుద్ధం కోసం ప్రధాన పార్టీలన్నీ అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. ఇటువంటి సమయంలో బిజెపి పార్టీలో ఒక కీలక నేతగా గుర్తింపు పొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉంటున్నారు..? పార్టీ పెద్దల పై అలిగారా?. లేక.. కమలం పార్టీకి హ్యాండ్ ఇచ్చి.. మళ్లీ సొంత గూటికి వెళ్లేందుకు ఏమైనా మంతనాలు జరుపుతున్నారా..? అసలు రాజగోపాల్ రెడ్డి మౌనం వెనక మర్మమేంటి? అనే అంశంపై మునుగోడు నియోజకవర్గ ప్రజల్లో తీవ్రమైన చర్చలు సాగుతున్నాయి.

మునుగోడు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్ రెడ్డి ఏడాది క్రితం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరిపోయారు. బీజేపీ తరపున మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. సాధారణ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని పార్టీల నేతలు కదనరంగంలోకి దూకేందుకు సిద్ధపడుతున్నా బీజేపీ పార్టీలో కీలక నేతగా ఉన్న రాజగోపాల్ రెడ్డి మాత్రం గత కొన్ని నెలలుగా మౌనంగా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారు.

రాజగోపాల్ రెడ్డి వ్యూహం ఏంటి...

రాజగోపాల్ రెడ్డి మౌనం... ఏంటి ఆయన వెనుక మర్మం, వ్యూహం ఏమిటనే అంశంపై బీజేపీ పార్టీలో జోరుగా చర్చ సాగుతోంది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నికైన జి. కిషన్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చివరిసారిగా పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి ఆ తర్వాత పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కూడా అడుగుపెట్టడం లేదు. బీజేపీ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అలిగినట్లు తెలుసుకున్న ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇటీవల ఫామ్ హౌస్కి వెళ్లి రాజగోపాల్ రెడ్డిని కలుసుకొని సముదాయించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ రాజగోపాల్ రెడ్డి వైఖరిలో మార్పు రాకపోవడంతో ఆయన మళ్లీ పార్టీ మారుతున్నారని.. కమలం పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లబోతున్నారని ఆయన అనుచరవర్గాలు పేర్కొంటున్నాయి.సొంత గూటిలోకి వెళ్తే పరిస్థితులు ఎలా ఉంటాయని తెలుసుకునేందుకు ఇటీవల ఆయన రహస్యంగా తన ముఖ్య అనుచరులతో సమావేశమైనట్లు విశ్వసనీయ సమాచారం ఉంది. కర్ణాటక ఫలితాలే తెలంగాణలోనూ వస్తాయని. ఈ సారి తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అనుచరులు సైతం గట్టిగా నమ్ముతుండడంతో రాజగోపాల్ రెడ్డి కమలం పార్టీకి హ్యాండ్ ఇచ్చి మళ్లీ సొంత గూటికి వెళ్లేందుకు తెర వెనక ప్రయత్నాలు సాగిస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. మునుగోడు ఉప ఎన్నికలో అధికార బీఆర్ఎస్ పార్టీకి గట్టి పోటీనిచ్చిన రాజగోపాల్ రెడ్డి పరాజయం పాలైనప్పటికీ ప్రజల్లో తన ఇమేజ్ ఓటు బ్యాంకుని పెంచుకోగలిగారు.

వచ్చే ఎన్నికల్లో మునుగోడులో పాగా వేయడం ఖాయమని బీజేపీ నేతలు రాజగోపాల్ రెడ్డి యాక్టివ్గా లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఇక్కడ రాజగోపాల్ రెడ్డి బీజేపీ అభ్యర్థిగా బరిలో వుండబోతున్నారని ఆ పార్టీ అధిష్టానం పేర్కొంటున్నా ఆయన ఆ పార్టీలో చురుకుగా లేకపోవడంతో వచ్చే ఎన్నికల లోపు ఏ పార్టీలో ఉంటారో.. ఏ నియోజకవర్గం నుండి ,పోటీ చేస్తారో కూడా ఎవరికీ అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. ఆయన అందరూ ఊహించినట్టుగానే మునుగోడు నుంచి పోటీ చేస్తే ఆయన వ్యూహం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాకుంటే ఆయన అభిమానులు కొంతమంది కాంగ్రెస్ గూటికి చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా రాజగోపాల్ రెడ్డి దారేటు మరికొంత సమయం వేచి చూడాల్సిందే.. అని ఆయన అభిమానులు చెపుతున్నారు.

వారం రోజుల్లో ఎడమకాల్వకు నీటిని విడుదల చేస్తాం



- జిల్లాలో 12 నియోజకవర్గాల్లో మెజార్టీతో విజయం సాధిస్తాం
- కాంగ్రెస్ టికెట్లు ప్రకటిస్తే అంగీలు చింపుకొని తన్నుకుంటారు
- ఎంపీ బడుగు లింగయ్య యాదవ్
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్,బీజేపీలకు బిజెపిలకు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని,వారంరోజుల్లో సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేస్తామని ఎంపీ బడుగు లింగయ్య యాదవ్,ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. తొమ్మిదేళ్ళగా నియోజకవర్గంలో కనిపించని నాయకులు నిన్న మొన్న రైతులు గుర్తుకొచ్చి ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు మునగాల, మోతే మండలాలకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. ప్రాజెక్టుల పేరుతో ఉత్తంకుమార్‌రెడ్డి లక్షల రూపాయలు కమీషన్లు తిన్నారని ఆరోపించారు.ు. ఆయన హయాంలో కట్టిన మాధవరం, సింగవరం ప్రాజెక్టు శాంతినగర్ ప్రాజెక్టులు ఏమయ్యాయని ప్రశ్నించారు. పోలారం శాంతినగర్ గొంద్రాల్లో చెక్ డ్యాములు ఏర్పాటుచేసి చివరి భూములకు నీరు అందిస్తున్నామన్నారు. వారం రోజుల్లో సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేస్తామన్నారు. రాజస్థాన్, చతిస్గడ్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో కాంగ్రెస్ వచ్చే సూచనలు ఉన్నాయని రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ నాయకుల బలహీనత వల్లే దేశంలో మోడీ పాలనదిక్కైందన్నారు.పార్లమెంట్‌లో 33 శాతం మహిళా బిల్లు ఆమోదంలో కాంగ్రెస్ ఎంపీలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కాలేదన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ ఎంపీలు మహిళా బిల్లు ఆమోదంలో పాల్గొన్నారు. బీసీ కుల గణన కోసం అసెంబ్లీలో ఆమోదించి తీర్మానాన్ని ఏనాడో కేంద్రానికి పంపారన్నారు. నల్గొండ జిల్లాను కాంగ్రెస్ నాయకులు సర్వనాశనం చేశారని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వేలకోట్ల రూపాయల బడ్జెట్ జిల్లాకు కేటాయించి మంత్రి జగదీశ్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. కరోనా సమయంలో కాంగ్రెస్ నాయకులు ఎటుపోయారని నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలతో ఉండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు దద్దమ్మలని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు .రాబోయే ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ముచ్చటగా మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి గా భారీ మెజార్టీతో సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు అజయ్ కుమార్, చందు నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఇమ్రాన్ ఖాన్, రషీద్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరం పరిష్కరించాలి

- కలెక్టర్ అర్‌వి.కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు, వినతులు అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె .శ్రీనివాస్ లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 93 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్. ఓ రాజ శేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సమాజంలో విద్య పాత్ర చాలా ప్రముఖమైనదని విద్యా అన్ని వర్గాల విద్యార్థులకు అందినప్పుడు విజ్ఞానవంతమైన సమాజం ఏర్పడుతుందనీ, అందుచేతనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు అన్నారు.సోమవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కెసిఆర్ 9 ఏళ్ల పాలనలో విద్యారంగ పరిస్థితులు అనే అంశంపై జిల్లా కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానీ నేటి పాలకులు విద్యను బడుగు బలహీన వర్గాలకు అందనివ్వకుండా విద్యను మరింత ప్రైవేట్, కార్పొరేట్ వశం చేస్తుందన్నారు. పేద విద్యార్థులు చదువుకునే 9వేల ప్రభుత్వ పాఠశాలలు నేడు మూతబడినవని అన్నారు. జూనియర్ కాలేజీలు సమస్యలతో సతమతం అవుతున్నాయని, కనీసం టాయిలెట్స్ నిర్మించలేని దుస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలు ఉస్మానియా, కాకతీయ, శాతవాహన,జేఎన్టీయూ లాంటివి నిధులు లేక వెంటిలేషన్ పై ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యపై శ్రద్ధ లేదన్నారు. ప్రవేట్ యూనివర్సిటీలను తీసుకొచ్చి ఉన్నత విద్యను పేద విద్యార్థులకు దూరం చేసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే స్పందించి రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థల నిషేధించాలని ప్రభుత్వ విద్యాసంస్థల పరిరక్షణకై నడుము కట్టాలని సూచించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మహేష్ లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగానికి 18 శాతం నిధులు కేటాయిస్తే కొట్లాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కేవలం బడ్జెట్లో 5 శాతంనిధులు కేటాయించడం దారుణమన్నారు.1200 మంది విద్యార్థుల బలిదానాలపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థులు నిరుద్యోగులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఉన్న హెరిటేజ్ భవనాలన్నింటినీ పూల కొట్టి వేలాది కోట్ల రూపాయలతో తిరిగి పునర్నిర్మించి రాష్ట్ర ఖజానాను దివాలా తీపించిందన్నారు. తన మంత్రులకు ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు లక్షలాది రూపాయలను జీతంగా ఇస్తుందన్నారు. కానీ పేద విద్యార్థులు చదువుకుంటుంటే వారికి సకాలంలో స్కాలర్‌షిప్,ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేని దౌర్భాగ్యం నేడు ఉందన్నారు. పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్కూళ్లను, కాలేజీలను నిధులు లేమితో మూతపడుతున్న నిమ్మకు నీరెత్తినట్టు ఉంటుందన్నారు.విద్యారంగ సమస్యలను పరిష్కరించేంతవరకు విద్యార్థులు పెద్ద ఎత్తున పోరాడాలని లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలబోయిన కిరణ్,జిల్లా కార్యదర్శి ఎం.చందర్‌రావు, జిల్లా నాయకులు పుల్లూరి సింహాద్రి, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, రహీం,గౌతమి, మనోజ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

29న రామన్నపేటకు మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి రాక

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -రామన్నపేట



ఈనెల 29న రామన్నపేట పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిల పర్యటనను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణాన్ని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సభ ఏర్పాటు అనుకూలతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 29న మండల కేంద్రంలోని 50 పడకల ఆసుపత్రి పనులకు,చెన్నకేశవ స్వామి దేవాలయ పునరుద్ధరణ పనులతోపాటు, జూనియర్ కాలేజీలో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఎస్టిఓ కార్యాలయంను వారు ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, పోచబోయిన మల్లేశం, నాయకులు ఎడ్ల మహేందర్ రెడ్డి, బొక్క పురుషోత్తం రెడ్డి, బందెల రాములు, జాడ సంతోష్, మల్లం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

యువతను ఆకర్షిస్తున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు

- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు యువతను ,అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తున్నాయని, స్వచ్ఛందంగా అభివృద్ధికి ఆకర్షితులై, నియోజకవర్గంలోని పలు మండలాల నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు జరుగుతున్నాయని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం పార్టీ అభ్యర్థిగా, శాసనసభ్యురాలు గొంగిడి. సునీత అభ్యర్థిత్వం ఖరారు. కాగానే దాదాపు 6000 మంది బిఆర్ఎస్ పార్టీ కండువలు కప్పుకొని పార్టీలో చేరారన్నారు. బీఆర్ఎస్‌లో చేరుతున్న పరంపర చూస్తుంటే, కచ్చితంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 60 వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 35 ఏండ్ల లోపు యువత బీఆర్ఎస్‌కి ఎక్కువగా ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. నేనే పరేషాన్ అయితున్న 2018 సంవత్సరం కంటే రేట్టింపుతో ఎక్కువ బీఆర్ఎస్ ను యువత అభిమానిస్తూ ఆదరిస్తున్నారన్నారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత , కుటుంబ సభ్యులతో కలిసి వాడ వాడల బీఆర్ఎస్‌లో చేరుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. యూత్ కొండంత బలం, తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడ యువజన విభాగం కమిటీ లేదని , ఆలేరు నియోజకవర్గం లో యూత్, జంబో కమిటీ వేశామని చెప్పారు. ఇటీవల ఆలేర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి చేరిన యువత బోడ మహేష్ విభాగంలో సెక్రటరీ జనరల్ పదవి ఇచ్చి గౌరవించామని,జూకంటి వెంకటేష్ కు మహేంద్ర యువసేన అధ్యక్ష పదవి ఇచ్చానని, యువజన విభాగంలో ప్రాధాన్యత కల్పించాను అన్నారు. రామన్న ఎన్నికల్లో కేసీఆర్ యువ సైన్యం బిఆర్ఎస్ గెలుపు కోసం ముందుండి పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీద. రవీందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల. శ్రీనివాస్, మండలంలోని శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల నవ్య శోభన్ బాబు, వడ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ఓటర్ జాబితానే కీలకం


- జాబితాను పారదర్శకంగా, పగడ్బందీగా రూపొందించాలి
- ఓటర్ జాబితా పరిశీలకురాలు కే. నిర్మల

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఎన్నికల నిర్వహణకు ఓటర్ జాబితానే కిలకమని,సాధారణ ఎన్నికల నిర్వహణకు ఓటర్ జాబితా పారదర్శ కంగా,పకడ్బందీ గా రూపొందించాలని ఎన్నికల అధికారులను ఓటర్ జాబితా పరిశీలకురాలు,ప్రభుత్వ సంస్థల శాఖ కార్యదర్శి కె. నిర్మల కోరారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎన్నికల అధికారి, ఓటర్ నమోదు అధికారులు, సహాయ ఓటర్ నమోదు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరికీ ఓటు హక్కు కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా అత్యధికంగా ఓటర్ నమోదు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఓటర్ల తొలగింపు జరిగిన పోలింగ్ కేంద్రాల రిపోర్టులను, సంబంధిత ఫైల్స్ ను ఆమె పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో జరిగిన మార్పులపై మరోసారి సరి చూసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. అక్టోబరు 4న తుది ఓటరు జాబితా విడుదల తరుణంలో తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేయాలని ఆమె తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఆరు నియోజకవర్గాలు ఉన్నట్లు, ఆయా నియోజకవర్గాలకు మొత్తం 1766 పోలింగ్ స్టేషన్ లు, సెప్టెంబర్ 17 నాటికి 14,02,718 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 1766 మంది బిఎల్వోలు, 177 సూపర్వైజర్లు, 179 సెక్టర్ అధికారులు, 179 పోలీస్ సెక్టోరల్ అధికారులను నియమించామని తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుండి సెప్టెంబర్ 19 వరకు జిల్లాలో ఓటర్ నమోదు,మార్పులు,చేర్పులకు మొత్తం 141536 దరఖాస్తులు వచ్చాయని,1,12,150 పరిష్కరించినట్లు తెలిపారు.ఈ నెల 28 లోగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో ఓటర్ నమోదు అధికారులు,సహాయ ఓటర్ నమోదు అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి



- ఎస్పీ అపూర్వరావ్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అపూర్వ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించినపోలీస్ గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు.పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

చింతలగూడెం గ్రామానికి రూ.30 లక్షలు మంజూరు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్

నతెలంగాణ -చౌటుప్పల్ రూరల్



మండలంలోని చింతలగూడెం గ్రామ నా ప్రజలు సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పలు సమస్యల గురించి కలిసారు.ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వెంటనే సిసి రోడ్ల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కొరకు 30 లక్షల నిధులు మంజూరు చేసి డిఈ గారికి ఆదేశాలు ఇచ్చి రేపటి నుంచి పనులు ప్రారంభించాలని కోరారు.చింతలగూడెం గ్రామానికి అడగనే 30 లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ఆ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారాస మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,భారాస గ్రామ శాఖ అధ్యక్షులు చిరగొని లింగస్వామి,జువ్వి శివకుమార్,ఆవుల నరేష్ కుమార్, యాదయ్య,విష్ణుకుమార్,సంజీవ,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పెరికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వెంకటరమణ

నవతెలంగాణ-నిడమనూరు

పేరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలం లోని ఇండ్ల కోటయ్య గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ రైతూ సమన్వయ సమితి మండల అధ్యక్షుడు అంకతి వెంకట రమణ నియామ కమయ్యారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లో



జరిగిన ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాద లింగయ్య నియామక పత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా ఉన్న పరిక కులస్తులను బలోపేతం చేసి వారి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కమిటీని రద్దుచేసి సీబీఐ ఎంక్వయిరీ చేపట్టాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

టీఎస్పీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డిని, కమిటీని పూర్తిగా తొలగించి, గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై సిబిఐ ఎంక్వయిరీ చేపట్టాలని, అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహన్ డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పరీక్ష మళ్లీ రద్దు కావడాన్ని నిరసిస్తూ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం కలెక్టరేట్ ను ముట్టడించారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టరేట్ ముట్టడి అనంతం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాడి రాజు, జిల్లా ఇన్చార్జి లు ఆది మల్ల గోవర్ధన్, పంబాల అనిల్, ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కత్తుల కాన్సిరాం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వంటపాక యాదగిరి, దున్న లింగస్వామి, మహిళా నాయకురాలు పోకల ఎలిజబెత్, గోస్కొండ కవిత, నియోజకవర్గ ఇన్చార్జీలు ఆందోజు శంకర చారి, మేడి ప్రియదర్శిని, అంకెపాక శ్రీనివాస్, కొల్లోజు వినోదాచారి, రమావత్ రమేష్ నాయక్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చింతపల్లి

అంగన్వాడీలు ఎదుర్కుంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ (ఎం) మండల కార్య దర్శి ఉడుగుంట్ల. రాములు అన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీల దీక్ష శిబిరానికి చేరుకొని మాట్లాడారు. అంగన్ వాడీ



లకు నెలకు కనీసవేతనం రూ.20వేలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారుఈ కార్యక్రమంలో చింతపల్లి మండల సెక్టార్‌లోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరొకసారి మానవత్వాన్ని చాటుకున్నారు.మర్రిగూడ గ్రామానికి చెందిన పగడాల శంకరయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న ఆయన బిజెపి మండలం అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని ఇద్దరు కుమార్తెలకు చేరో లక్ష రూపాయలు (రెండు లక్షల రూపాయలు) ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య చిలువేరు వెంకటేస్ శ్రీరాములు,అంజయ్య,మధు, నాగేష్,చంద్రయ్య,పెద్ద అంజయ్య, గ్యార గోపాల్, పరుశురాం,రామలింగం,రఘు, పల్లె వెంకటయ్య, రాజేందర్,ఎలిమినేటి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలు తొలగి పోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

ఆదిదేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయుడి ఆశీస్సులతో విఘ్నాలు తొలగి పోవాలని ఇందుకోసం భక్తిశ్ర ద్ధలతో పూజలు నిర్వహించుకుందామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేసీఆర్ పౌండషన్ చైర్మన్,సినీనటులు అల్లుఅర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగామండలం లోని బట్టుగూడెం గ్రామం శివాలయం లో ఏర్పాటు చేసిన వినాయకునికి ఎనిమిదవ రోజు హాజరై గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంచర్లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చామకూరి చిన లింగారెడ్డి, ఎంపీటీసి ముత్యాల్ రెడ్డి, కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, నక్కల నాగిరెడ్డి, సత్యానారాయణ రెడ్డి, గాలి లింగారెడ్డి, గుంటుక కృష్ణా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాజ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కురుమేడు గేటును గ్రామ పంచాయతీగా ప్రకటించాలి

నవతెలంగాణ-చింతపల్లి







కురుమేడుగేట్‌ను గ్రామపంచాయతీగా ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి ఉడుకుంట్ల రాములు, మైనార్టీ సెల్ నాయకులు ఎండి జాంగిర్ అన్నారు.సోమవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడారు. కురుమేడు గేటు కు చుట్టుముట్టు 20 గ్రామాలకు మధ్యలో ఉన్నటువంటి కురుమేడు గేటును గ్రామపంచాయతీగా ప్రకటించి, కురుమేడు గేటును అభివృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. కురుమేడు గేటు హైదరాబాద్ నాగార్జునసాగర్ జాతీయ రహదారి పైన ఒక పెద్ద మేజర్ ప్రాంతమైన వ్యాపార సముదాయానికి అనుకూలంగా చిన్నచిన్న తండాలకు మేజర్ గ్రామపంచాయతీలకు మధ్యలో ఉన్నటువంటి కురుమేడు గేటు అన్ని సౌకర్యాలకు అనుకూలంగా ఉంటుందని తక్షణమే కురుమేడు గేటును గ్రామపంచాయతీ గా ప్రకటించి గేటు మీద ఉన్న ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులు ప్రజాప్రతినిధులకు ఎన్నో మార్లు విన్నవించిన ఇంతవరకు పరిష్కారం కాలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రాజకీయ నాయకులు వారి స్వలాభం కొరకు తమ రాజకీయ మనుగడకు ఇబ్బంది అవుతుందని దురుద్దేశంతో కురుమేడు గేటును గతంలో మండల కేంద్రంగా చేసి దేవరకొండ ను జిల్లా చేయాలని పలుమార్లు రాజకీయ నాయకులకు వినతి పత్రములు సమర్పించిన ఎలాంటి న్యాయం జరగలేదని వారి రాజకీయ దురుద్దేశంతోటే ప్రజలు నలిగిపోతున్నారని వారన్నారు. 300 జనాభా ఉన్న తండాలను మాత్రం గ్రామపంచాయతీలుగా చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కురుమేడు గేట్ ను మాత్రం రాజకీయ నాయకులు వారి స్వలాభం కొరకే పాటు పడుతున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీలు చేసిన తర్వాత కురుమేడి గేటును పట్టించుకునే నాధుడే కరువయ్యారని, కనీసం వర్షం పడితే చిత్తడిగా ఉన్న రహదారులను మట్టి వేయడానికి కూడా ఎవరిని అడగాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, మట్టి రోడ్లలో వెళ్లే వాహనదారులు క్రిందపడి గాయాల పాలైన సంఘటన ఎన్ని ఉన్నాయని వారన్నారు. విద్యుత్ కలెక్షన్లు కూడా 24 గంటల కరెంటు ఒకటి లైన్ ఉన్నప్పటికీ ,సింగల్ ఫేస్ లైన్ ఒకటి ఉందని, కరెంటు ఒక ప్రక్క పోతే మరో పక్క చీకటిగా ఉంటుందని ఇప్పటికైనా అధికారులు ప్రతినిధులు ఎంక్వయిరీ చేసి ఈ యొక్క కుర్మేడి గేటును గ్రామపంచాయతీగా చేయాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో రేండ్ల ఎల్ల స్వామి, రేండ్ల బాస్, ఎండి జాంగిర్, యట ప్రసాద్, అనంతుల నాగరాజు, అనంతుల పవన్, దండేటి కార్ నరేష్, చిక్కొండ సాయిరాం ,చిక్కొండ భాస్కర్, సుదర్శన్ ,రాజేష్ తదితరులు ఉన్నారు.

ప్రయివేట్ పాఠశాల మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల టౌన్

చిట్యాల మండల ప్రైవేట్ పాఠశాలల నూతన కమిటీని సోమవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎండి జమీరుద్దీన్ ,ప్రధాన కార్యదర్శిగా వై శంకర్ ,కోశాధికారిగా కె శ్రీధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముక్కాముల రామ్మోహన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎన్ ఎఫ్ సుందర్ రాజు, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు ఏ శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి అలెగ్జాండర్, నల్లగొండ టౌన్ ప్రధాన కార్యదర్శి జాన్ రెడ్డి మండలంలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ మూడో వార్డులోని గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ఆహ్వానం మేరకు మహా అన్నదాన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మరియు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లతో కలిసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ నాగ శిరీష మోహన్ నాయక్,ఒకటో వార్డు కౌన్సిలర్ మంగ్త నాయక్,నాలుగో వార్డ్ కౌన్సిలర్ రమేష్ జీ,ఆరో వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్,సీనియర్ నాయకులు కొప్పిశెట్టి నరసింహారావు(చిన్ని) లింగాల పెద్దులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్ సమ్మెకు ప్రజా సంఘాల మద్దతు

నవతెలంగాణ-దామరచర్ల

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంలో ఆశా వర్కర్ల లు సోమవారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతు వినోద్ నాయక్ వారి సమ్మెకు మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు లావుగా ఎర్ర నాయక్ , సిఐటియు మండల ఉపాధ్యక్షులు ఎస్కే సుభాని, మధ్యాహ్నం భోజనం జిల్లా కమిటీ సభ్యురాలు విజయ్ బాలు నాయకులు జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఇందిరా జయ , పద్మ, శారద, కవిత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ

నవతెలంగాణ-చింతలపాలెం

పొలం బాట విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ జరిగిన సంఘటనా మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గుగులోతు బద్య, కుమారులు దేశ్య, చంద్రరావు లు, హుస్సేన్ కుటుంబ సభ్యుల మధ్య సోమవారం ు ఉదయం ఘర్షణ జరగగా, హుస్సేన్ కుటుంబ సభ్యులు ఒకరు గాయపడిన వారిని ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మార్గమధ్యలో మళ్లీ బాధ్య బంధువులు హుస్సేన్ వర్గంపై కారం వేసి, కర్రలతో దాడి చేశారు.ఎస్సై హరీష్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహాగణపతులను దర్శించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ -పెద్దవూర

పెద్దవూర మండలంలోని చలకుర్తి, పులిచర్ల గ్రామస్తుల ఆహ్వానం మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో మండపాలను సోమవారం బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండు రాంగారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బుడిగపాక లక్ష్మణ్, పవన్ ,రవి, హరిక్రిష్ణ, మస్తాన్ సత్యం,కొండల్, వినయ్, పగిళ్ళ శంకర్,నరసింహ, సైదులు, పరమేష్, నాగరాజు,శివ,అంజి, అక్బర్, ప్రశాంత్, ఇస్మాయిల్, రాంబాబు, షరీఫ్,ముత్యాలు,కొత్తపల్లి సుదర్శన్ రెడ్డి, సంతోష్ రెడ్డి,సతీష్, సైదులు,గాలి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బాల్యమిత్రుడు జ్ఞాపకాలతో అన్నదానం చేసిన స్నేహితులు

నవతెలంగాణ -చింతపల్లి

ప్రాణ స్నేహితులు ఒకరి కోసం ఒకరు ఉన్నటువంటి ఈ సమాజంలో తమ ప్రాణ స్నేహితుడైన రామాచారి గత నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ తన ప్రాణ స్నేహితులైన చిక్కొండ సాయిరాం చిక్కొండ రాజమ్మ ఆధ్వర్యంలో వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్నేహితుల్లో ఒకరైన రామాచారిని కోల్పోవడం కోల్పోయిన నాటి నుండి ఎన్నో కార్యక్రమాలు అతని పేరు నిర్వహించామని



వారన్నారు ఈ కార్యక్రమంలో,దండేటికార్ నరేష్, అనంతుల పవన్, అనంతుల నాగరాజు, చిక్కొండ భాస్కర్, సుదర్శన్ ,గండేటి రాజు, రాజేష్ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు అనంతల వెంకటయ్య గౌడ్, గండేటి వెంకటయ్య గౌడ్, అనంతుల రామకృష్ణ గౌడ్, చాట మహేష్ యాదవ్, అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తిరుమలగిరి గ్రామపంచాయతీ ఆవాస గ్రామం బడాయిగడ్డ గ్రామానికి చెందిన కోట దుర్గారావు తల్లి బాలమ్మ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం ఉదయం మరణించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు పగడాల సైదులు యాదవ్ ఆమె కుటుంబానికి సంతాపం తెలిపి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ వలవాయి. అంజయ్య గుంజ. గణేష్, అనిల్, ఏడుకొండలు, మధు,సింగారపు నాగేశ్వ రావు పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలికి సోమవారం రోజు మధ్యాహ్న భోజనం వంట చేసే కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ మాడుగులపల్లి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు వెయ్యి రూపాయల పారితోషికం ఇచ్చి వెట్టీ చాకిరి చేయించుకుంటున్నారని, వారికి కనీస వేతన చట్టం ప్రకారం 18000 నెలకి ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి నిరసనగా సెప్టెంబరు 28 నుండి సమ్మెలోకి వెళ్తున్నామని ముందస్తుగానే రాష్ట్రవ్యాప్తంగా ఎడ్యుకేషనల్ మినిస్టర్‌కు సమ్మె నోటీసు ఇచ్చామన్నారు.ఈ నెల 28 నుంచి నిరవదిక సమ్మె నిర్వహిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షురాలు షేక్ కరీ మునిసా బేగం,జిల్లా నాయకురాలు ఇండ్ల రేణుక, నీలమ్మ, యాదమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు ప్రపంచంలోనే మంచి గుర్తింపు

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచంలోనే మంచి గుర్తింపు లభించిందని మమతా త్రివేది అన్నారు.హైదరాబాదులోని నోవాటెల్ హోటల్‌లో మాజీ మిస్సెస్ ఇండియా అండ్ ఆసియన్ పసిఫిక్ మమతా త్రివేది ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన మిస్సెస్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఫైనల్ పోటీలో భాగంగా ఫైనల్‌కు ఎన్నుకోబడ్డ 34 మంది అభ్యర్థులు పోచంపల్లి చేనేత వస్త్రాల ప్రచారంలో చేనేత వస్త్రాల ధరించి ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్ అందించిన ఇక్కత్ వస్త్రాలతో ఫైనల్ ఇక్కత్ వస్త్రాలను ధరించి ప్రేక్షకులను అలరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోచంపల్లి చేనేత వస్త్ర కళ ఎంతో అద్భుతంగా ఉంటుందన్నారు.. టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్ చేనేత వస్త్రం పై రూపొందించిన జి20 లోగోను ఆమెకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భారత లవ కుమార్. ఉపాధ్యక్షులు బోగ విష్ణు కోశాధికారి ముసుకూరి నరసింహ సభ్యులు సీత లక్ష్మణ్, గంజి బాలరాజు ,సీత భవాని ,గుండు ఉప్పలయ్య, తాటి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకి సర్పంచి స్వప్న ఎంపిక

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి



భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామ సర్పంచ్ దుర్గం స్వప్ననరేష్ చేసిన ప్రజాసేవను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ అందించే జాతీయ అవార్డుకి ఎంపిక చేసినట్లు అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ తెలిపారు.హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన సన్నాహక సమావేశంలో అవార్డు సెలక్షన్ పత్రాన్ని రాధాకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వప్న సర్పంచ్ గ్రామంలో గత 5 సంవతరాలుగా ఎన్నో సేవలు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తూనే గ్రామంలో యువకులకు, మహిళలకు, విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరిగే అఖిల భారత బహుజన రచయితల 4వ సదస్సులో ఈ అవార్డు బహూకరిస్తామని తెలిపారు. తనను అవార్డుకి ఎంపిక చేసిన జాతీయ అధ్యక్షులు రాధాకృష్ణకు, స్టేట్ కమిటీ మెంబర్ ముక్కెర సంపత్ కుమార్ లకు స్వప్ననరేష్ కృతజ్ఞతలు తెలిపారు.

టచ్ మొబైల్స్ షోరూంను ప్రారంభించిన అమరేందర్ గౌడ్

నవ తెలంగాణ- భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని టచ్ మొబైల్స్ షోరూంను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం యజమాని నక్కల చిరంజీవి యాదవ్, నక్కల చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ మోటార్స్ మొబైల్స్ లో కొన్న కస్టమర్లకు అతి తక్కువ ధరలో మొబైల్ ఫోన్స్ ఎల్ఈడి టివిస్ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఉద్య కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ గుండెబోయిన సురేష్ యాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బేకరీల్లో తనిఖీలు

- నవతెలంగాణ కథనానికి స్పందన....
- అపరిశుభ్ర వాతావరణంలో బేకరీల నిర్వహణ కథనానికి స్పందించిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఈనెల 12వ తేదీన అపరిశుభ్ర వాతావరణంలో బేకరీల నిర్వహణ అనే శీర్షికతో నవ తెలంగాణ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి కి తీసుకుపోగా, సోమవారం పట్టణంలోని ప్రిన్స్ హెూటల్ తో పాటుగా పలు బేకరీలలో తనిఖీలు నిర్వహించింది. ఆహార నియమ నిబంధనలు ప్రమాణాలు పాటించాలని కోరారు. ఆహార కల్తీ నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ప్రిన్స్ హెూటల్ లోని వంటగదిని పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. వంటగది నిర్వహణపై నిర్వాహకులను పై వివరణ కోరారు . వారం రోజులలో నిర్వహణ వివరాలు తెలపాలని లేనియెడల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్టలో ఇటీవల తనిఖీలు నిర్వహించి, జరిమానా విధించినట్లు తెలిపారు.

గర్భిణులకు పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం

అంగన్వాడీ పిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని సూపర్వైజర్ లు ఆన్నారు.మండలంలోని అంగన్వాడీ టీచర్స్ ధర్నా లో ఉన్నందున అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందవలసిన పౌష్టికాహారం బాలింతలకు, పిల్లలకు, సోమవారం మేడిపల్లి, మైలారం, బోయిన్ పల్లి గ్రామాల్లో పౌష్టికాహారం, గర్భిణులకు టి హెచ్ ఆర్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ ఊర్మిల, నర్మదామహాలక్ష్మి, నాగమణి, కరుణ సెక్రెటరీలు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో బీఆర్ఎస్ ప్రభుత్వం

- యువత చేరికతో బీఆర్ఎస్ కు మరింత బలం
- కొనసాగుతున్న వలసల పరంపర
- డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్



అభివృద్ధి బాటలో బిఆర్ఎస్ ప్రభుత్వం పయనిస్తుందని డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం, యాదగిరిగుట్ట మండలంలోని మాసాయి పేట గ్రామం నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున 300 మంది భారీ ర్యాలీగా, పటాకుల మోత, నినాదాలతో యాదగిరిగుట్ట పట్టణ గొంగిడి నిలియం వరకు వచ్చారు. అనంతరం గొంగిడి మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో చేరికల పరంపర ప్రతిరోజు కొనసాగుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కార్యక్రమాలు చూసి యువత పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఆలేరు గడ్డ అంటేనే తెలంగాణకు అడ్డా అని తెలిపారు. వలసల పరంపర చూస్తే ఆలేరులో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి 60 వేలు పైచిలుకు మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చేరినవారు కాంగ్రెస్ మాజీ సర్పంచ్ బుడిగే గౌతమి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుడిగె నర్సింగరావు, కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ బెలూాల లక్ష్మయ్య, యాదవ సంఘం అధ్యక్షులు శాగర్ల యాదగిరి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోల కిష్టయ్య గౌడ్, కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యులు పల్లపు శివలింగం, మాజీ వార్డు సభ్యులు శాగర్ల పెద్ద కనకయ్య, కొండలమ్మ యూత్ అధ్యక్షులు పొన్నబోయిన నరేష్, ట్రాక్టర్ ఓనర్స్ సంఘం అధ్యక్షులు గజం మధు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గండేటి రామ్ రెడ్డి, ఎస్కే ఇమామ్, బండి భాను ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, జెడ్పిటిసి తోటకూరి అనురాధ బీరయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బాలరాజ్ గౌడ్, పిఎసిఎస్ ఎక్స్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాసాయిపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుణగంటి బాబురావు, ఉపసర్పంచ్ వాకిటి అమృత కృష్ణ, మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బండ బాల సిద్ధులు, సొప్పరి మధు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరసింహారెడ్డి, కోల రాములు, కే కృష్ణమూర్తి, ఒంటేరు ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఎండి రషీద్, శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బర్ల శివ తదితరులు పాల్గొన్నారు.

రూ.60 లక్షలతో సింగిల్ విండో గోదాంకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవ తెలంగాణ-మోత్కూరు:



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం ఆవరణలో రూ.60 లక్షల నిధులతో నిర్మించనున్న 500మెట్రిక్ టన్నుల గోదాంకు సోమవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగిల్ విండో ఆధ్వర్యంలో రైతులకు మెరుగైన సేవలు అందించాలని, సంఘం అభివృద్ధి బాటలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరంసంఘం చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన స్థానిక ఆర్యవైశ్య భవన్ లో 55వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో 1157 మంది రైతులు రూ.3.32 కోట్ల రుణాలు తీసుకుంటే రుణమాఫీ కింద 879 మంది రైతులకు రూ.2.11 కోట్ల రుణమాఫీ వచ్చిందని తెలిపారు. సంఘం పరిధిలో రూ.1.80 కోట్ల దీర్ఘకాలిక రుణాలు ఉన్నాయని, ఆ రైతులు వెంటనే చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రుణమాఫీ అయిన రైతుల్లో కొత్తగా 29మంది రైతులకు రూ.15 లక్షల రుణాలు ఇచ్చామన్నారు. రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించాలని, వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. సంఘం స్వంత నిధులు రూ.60 లక్షలతో నిర్మిస్తున్న గోదాం ను ఆరు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘూరెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి,రైతుబంధు కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, గజ్జి మల్లేష్, సంఘం డైరెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, సామ పద్మారెడ్డి, పురుగుల మల్లయ్య, కారుపోతుల ముత్తయ్య,దేవసరి రాములు, బండ పద్మ, బుశిపాక సుజాత, జిట్ట లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి, సంఘం సీఈవోకె.వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన వేతనాలు ఏరియార్స్‌తో సహా చెల్లించాలి

పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా సెప్టెంబర్ సెప్టెంబర్ 27 లోపు చెల్లించని యెడల 28 నుండి నిరవధిక సమ్మె చేస్తామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ తెలిపారు. సోమవారం నల్గొండ మండలం లోని కంచనపల్లి, నల్లగొండ మాధవ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయ మాట్లాడుతూ 2022 మార్చిలో గౌరవ ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు 2000 రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ అమలు చేయలేదని అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజుల టోకెన్ సమ్మె చేసిన సందర్భంగా 2023 జూలైలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కమిషనర్ కరుణ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు పెంచుతున్నామని మరోసారి ప్రకటించారని గుర్తు చేశారు. జీవో నెంబర్ 8 విడుదల చేస్తూ పెంచిన 2000 రూపాయల వేతనం నేటి నుండి అమలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమైందని నేటికీ అవి ఇవ్వలేదని అన్నారు. అతి తక్కువ పెంచిన రెండువేల తో కలిపి నెలకు 3000 రూపాయల వేతనంతో ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని అవసరమైన చోట వంట సామాగ్రి, సబ్సిడీపై గ్యాస్, కాటన్ యూనిఫామ్స్ ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద బీమా, ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపు ఇతర సమస్యలు పరిష్కరించని ఎడల సెప్టెంబర్ 28 నుండి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ పట్టణ మండల నాయకులు ఇటికాల అనిత, నిమ్మల, కవిత, ఇటికాల మమత, సైదమ్మ, సునీత, కృష్ణమ్మ, భాగ్యలక్ష్మి, రేణుక, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ టోర్నమెంట్‌ప్రారంభం

నవతెలంగాణ - భువనగిరి

67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ , యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి 17 మండలాల వాలీబాల్, కబడ్డీ, ఖో - ఖో , అథ్లెటిక్స్ టోర్నమెంట్ సోమవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా విద్యాశాఖ ఎడీ ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో గ్రంథాలయ సంస్థల చైర్మన్ డా. జడల అమరెందర్ ప్రారంభించారు. ఈ పోటీల నిర్వహణకు, క్రీడాకారులకు బహుమతులు, భోజన వసతి సౌకర్యాలను స్థానిక గౌరవ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నరాల నిర్మల , జడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి , రఘుమారెడ్డి , గోపాల్ రెడ్డి గారు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, , జిల్లా పాఠశాలల క్రీడల కార్యదర్శి స్టాలిన్ బాబు గారు, జిల్లా విద్యాశాఖ అధికారులు ,వ్యాయామ విద్యా ఉపాధ్యాయులు , 17 మండలాల నుండి 800 క్రీడాకారులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గౌతమి విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

37వ నేషనల్ షోటో ఖాన్ కరాటే టి హెచ్ ఆర్ కప్ 2023 పోటీలలో నకిరేకల్ పట్టణానికి చెందిన గౌతమి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ ఖమ్మంపాటి బిక్షపతి గౌడ్, డైరెక్టర్ సంధ్య తెలిపారు. పాఠశాలకు చెందిన ఎం మనీష్ కుమార్, సిహెచ్ హేమంత్, వి వెన్నెల గోల్డ్ మెడల్స్, ఆర్. ఉషా ప్రియా సిల్వర్ మెడల్స్ తో పాటు ప్రశంస పత్రాలను అందుకున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సన్మానించి కరస్పాండెంట్ మాట్లాడారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కరాటే ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఆర్. విజయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

సొసైటీ అధ్యక్షుడిగా రాగినయ్య ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి ప్రజా లేబర్ కాంట్రాక్టు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన డాక్టర్ చింతపల్లి రాగినయ్య రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా రాగినయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలిపారు. సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. భవిష్యత్తులో కాంట్రాక్టు సొసైటీలో సభ్యుల సంఖ్యను పెంచుకునేందుకు ప్రతి ఒక్కరు సంఘటితంగా కృషి చేయాలనీ కోరారు.

విద్యార్థుల అన్నదానం

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద సోమవారం ఎనిమిదవ రోజు గణనాథునికి గణపతి హోమం, అంగపూజ, కుంకుమార్చన, పుష్పార్చన,,అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.విద్యార్థులకు అన్నదానం చేశారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆధ్యాత్మిక భావనను పెంపొందింప చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,రాజేశ్వరి, రామన్న,రమేష్, సాయిరాం, యశ్వంత్,వీరన్న,రాము,శ్రీలత, మౌనిక,రాజేశ్వరి,శ్రుతి, జ్యోత్స్న,సునీత,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీరాములు మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలపరిధిలోని గట్టికల్లు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రేషన్ డీలర్ కోన శ్రీరాములు(75) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీరాములు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి చెందారు. సోమవారం తన స్వగ్రామమైన గట్టికల్లులో అంత్యక్రియలు నిర్వహించారు.అంత్యక్రియల్లో కాంగ్రెస్ నాయకులు కోన శ్రీనివాస్, సామ లింగారెడ్డి,అయోధ్య, నారగాని లింగయ్య, పెరం మోషె, వెంకన్న,రామనాథం, జానికె రాములు, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు దామోదర్, అబ్బయ్య, గోవర్ధన్,సత్యనారాయణ, సుగుణమ్మ,వెంకటరమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కులరహిత సమాజం కోసం ఉద్యమిద్దాం

నవతెలంగాణ-నకిరేకల్

దేశంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఉద్యమించాలని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, ఏఐ కెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో కుల నిర్మూలన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి పసుపులేటి సోమయ్య,పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు,ఐ.ఎఫ్.టి.యూ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి శంకర్,పి.వై.ఎల్ జిల్లా నాయకులు చెరుకు సైదులు, బండారు వెంకన్న పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బోధన చేస్తున్న 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఈనెల 23న హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్‌లో ఎమ్మెల్యే నోముల భగత్ సన్మానించారు. ఇందులో భాగంగా మండలం లోని పెద్దగూడెం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు గుంటుక రామాంజి రెడ్డికి ఉత్తమ అవార్డు అందుకోవడంతో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చీదెళ్ల శ్రీనివాసులు సోమవారం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మారం రవీందర్,రేపాల అశోక్,ఎండి గౌసొద్దీన్, చింతమల్ల సుదర్శన్, మేదరి దేవేందర్, విశ్రాంత ఉపాధ్యాయులు వాహిదుల్లా ఖాన్,నవతెలంగాణ రిపోర్టర్ మూల శేఖర్ రెడ్డి, జంగాల అరుణ ఉన్నారు.

సాగర్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రూ.25 కోట్లతో చేపడుతున్న రోడ్డు పనులకు సోమవారం నాడు స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు విజయ విహార్ అతిథిగృహం సమీపంలోని నిమ్మల రాములు విగ్రహం నుండి విజయకుమార్ ఇంటి వరకు నూతన రోడ్డు పనుల కు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఊర జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, నందికొండ మున్సిపాలిటీ చైర్మన్ కర్ణ అనూష శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, బి ఆర్ ఎస్ రాస నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ రమావత్ మంగతా నాయక్, నాయకులు కాటు కృష్ణ, శీలం వెంకటయ్య యూత్ అధ్యక్షులు హర్ష కందెల వెంకటేశ్వర్లు, విజయ విహార్ కాలనీవాసులుపాల్గొన్నారు.

హెచ్‌డబ్ల్యూఓ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

హెచ్ డబ్ల్యు ఓ డిప్యూటేషన్ ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా నుండి నల్గొండ జిల్లా నిడమనూరుకు ఎస్సీ సంక్షేమ హాస్టల్ కు హెచ్ డబ్ల్యుఓ డిప్యుటేషన్ పై బదిలీపై వచ్చారని దానిని వెంటనే రద్దు చేయాలన్నారు సూర్యాపేట జిల్లా మంతపల్లి మండలం లో పనిచేస్తున్న హెచ్ డబ్ల్యుఓ ఆరోగ్య సమస్య వుందని నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రాలలో వున్న ఎస్సీ బాలుర హాస్టల్ కి డిప్యుటేషన్ ద్వారా వచ్చారన్నారు ఇతని ఆరోగ్య సమస్య వుందని తెలిసి కూడా నల్లగొండ పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్సీ హాస్టళ్ళ ను అదనంగా మరో 3హాస్టళ్ళు ఇన్ చార్జి గా ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ డీ డీ ఏ విధంగా హాస్టల్ ఇన్చార్జిలకు ఒప్పుకున్నారో సమాధానం చెప్పాలన్నారు.. ఇలాంటి పరిస్థితులలో ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను పక్కదారి పట్టిస్తూ ప్రభుత్వం అందించే మెనూ పాటించకుండా విద్యార్థుల కు నాసిరకం అయిన భోజనం అందిస్తున్నారని విమర్శించారు. గత కొద్ది రోజులుగా విద్యార్థులకు నీళ్ళచారు , మజ్జిగ లో ఎక్కువ వాటర్ పోసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంచార్జ్ గా ఉండటంవల్ల వసతి గృహాలకు హెచ్ డబ్ల్యుఓ ఎప్పుడూ వచ్చి పోతారో తెలియదన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రానికి సూర్య పేట జిల్లా నుండి డిప్యుటేషన్ రాగానే ఆరోగ్య సమస్య పరిష్కారం అయ్యిందా అని ప్రశ్నించారు. నిడమనూర్ మండల కేంద్రము లో రెగ్యులర్ హాస్టల్ కి నల్లగొండ కి సుమారు 40కి.మి దూరం ఉన్నదని చెప్పారు. విద్యార్థులు వారి సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థం గాని సందిగ్దంలో వున్నారన్నారు. నల్లగొండ పట్టణంలో స్థానికంగా ఉండే ఏ హెచ్ డబ్ల్యుఓ కైనా ఇన్ చార్జి ఇచ్చిన విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్



స్పందించి పేద, మధ్యతరగతి దళిత విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీ సంక్షేమ వసతి గృహాలపై సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్, వీరన్న, న్యూమాన్, రాజు, ప్రశాంత్, లోకేష్, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం కొనసాగుతున్న దీక్ష

నవతెలంగాణ - నాంపల్లి

నాంపల్లి రెవిన్యూ డివిజన్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 12వ రోజు కొనసాగింది. దీక్షా శిబిరంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరిని వీడి తక్షణమే అన్ని అర్హతలు కలిగిన పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలాన్ని రెవిన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేశారు. లేదా నూతనంగా ఏర్పాటు అవుతున్న చండూరు రెవిన్యూ డివిజన్లో నాంపల్లి మండలాన్ని ఎట్టి పరిస్థితుల్లో కలపకుండా యధావిధిగానైనా దేవరకొండ డివిజన్లోనే కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక వేలాద్రి, సిపిఐ మండల కమిటీ సభ్యులు ఏనుగుల మహేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు గాదపాక మరియమ్మ, ఎదుళ్ళ పార్వతమ్మ, వంగూరు వీరమ్మ, గాదెపాక రవి తేజ, ఏదుళ్ళ రాములమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

కాపు వారి గూడెం పోడు రైతులకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలి

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రా శంకర్‌నాయక్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

త్రిపురారం మండలం కాపాడి గూడెం పోడు రైతులకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్రా శంకర్ నాయక్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో పోడు రైతులతో కలిసి కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు వారి గుణానికి సంబంధించిన పోడు రైతులు 22 మందికి రెండోసారి సర్వే చేసి గ్రామ తీర్మానాలు చేసి డివిజన్ కార్యాలయానికి పంపించి అక్కడ కూడా అప్రోలై జిల్లా కార్యాలయానికి పంపిన పోడు రైతులకు చివరి దశను పూర్తి చేయడానికి అధికారులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే పోడు పట్టాలు పోడు రైతులకు అందించాలని ఉన్నత అధికారులను కోరారు. కిందిస్థాయి అధికారులు అటవీ హక్కుల చట్టంపై పూర్తి అవగాహన లేక వారు చేసిన తప్పులకు రైతులు పోడు పట్టాలు రాకుండా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆరోపించారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం త్రిపురారం మండల అధ్యక్షులు రవి నాయక్, పానుగోతు రంగా, పానుగోతురాజు పానుగోతు చంద్రు, కేతావత్ లాల్ సింగ్,బిచ్యా, కృష్ణ,కను,నేనవత్ వహరియా,భాజ్యా, ఎం. శంకర్,తావు,సేవ,ఎం జానీ,ఎం. పద్మ, లలిత,రంగమ్మ,మల్లి, తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ సెంటర్లకు భవనాలు మంజూరు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

అంగన్వాడి సెంటర్లకు భవనాలను మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సేవా నాయక్ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుర్రపుతండా గ్రామపంచాయతీ పరిధిలో గుర్రపు తండా, ఫన్నీ తండా లలో అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాలు లేక గర్భిణీలు, బాలింతలు ,చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే తమ గ్రామానికి నూతన భవనాలను మంజూరు చేయాలని కోరారు.

కొనసాగుతున్న మండల సాధన దీక్షలు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని వేములకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో 430వ రోజు నిరసనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ వేములకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తే చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు పరిపాలన సౌలభ్యం ఉంటుందని, వేములకొండ గ్రామంలో మండలానికి ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

మారమ్మ దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేసిన తంగేళ్లపల్లి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని గౌస్ నగర్ గ్రామంలోని మారెమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణానికి టీపీసీసీ కమిటీ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్ 51,000 విరాళంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారమ్మ తల్లి దేవాలయ ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా విరాళం అందజేసినట్లు తెలిపారు. గ్రామానికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఈర్ల కృష్ణ, పాశం రామ్ రెడ్డి, ఎలిమినేటి పాపిరెడ్డి, గడసందుల వెంకటేష్, నల్ల మాస కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు.

నిమజ్జనోత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఈనెల గురువారం 28 జరుపుకునే గణేష్ నిమజ్జనోత్సవం శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ మీరాబాయి ప్రజలను కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.నిమజ్జనోత్సవం చేయుటకు మండల పరిధిలోని (18) గ్రామాల చెర్వులను గుర్తించినట్టు చెప్పారు.. మండలంలో సుమారుగా 150 వరకు వినాయక విగ్రహాలు ప్రతిష్టించారు.ఈ విగ్రహాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలందరూ జాగ్రత్తగా నిమజ్జనోత్సవం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి అధికారులు యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం లోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే విజిట్టు విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సుమారు నాటికి 412వ రోజుకు చేరింది .ఈ దీక్షకి మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, చల్లూరి చిన్నపోశయ్య , కలకుంట్ల కొమురయ్య, బల్లనరహరి, సామలభాస్కర్, మారబోయిన సోమయ్య, కటకం నాగేష్, పీర్లపల్లిస్వామి ఎలగందుల శ్రీనివాస్, రాసమల్ల శ్రీశైలం , లెల్లెపాటి పాపిరెడ్డి, ఆడెపు శ్రీశైలం, మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపిటిసి రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నర్రా ప్రవీణ్ రెడ్డికి దక్కిన అరుదైన గౌరవం

- సెప్టెంబర్ కథోత్సవానికి ఆహ్వానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి పట్టణానికి చెందిన కవి, నవలా రచయిత, ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు సాహిత్య పరిశోధకులు నర్రా ప్రవీణ్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. గత 22 సంవత్సరాలుగా ప్రముఖ సాహితీవేత్త, రైటర్స్ మీట్ అధినేత మహమ్మద్ ఖదీర్ బాబు నిర్వహిస్తున్న సెప్టెంబర్ కథోత్సవానికి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రఖ్యాత రచయితలు హాజరయ్యారు. 'మా భూమి' సినిమా దర్శకులు బి.నరసింగరావు, 'పలాస' సినీ దర్శకులు కరుణ కుమార్ వంటి ప్రముఖులు హాజరైన రెండు రోజుల సమావేశాలలో 'వచన రచనలు: వర్తమాన రచయితల దృక్పథం'పై నర్రా ప్రవీణ్ రెడ్డి ప్రసంగించారు.'పొత్తినవలలో సామాజిక, సాంస్కృతిక అంశాలు ఎలా మిళితమయ్యాయో వ్యక్తపరిచి ప్రముఖుల మన్ననలు పొందారు. యువకుడిగా ఉన్నప్పుడే నవల రాసి తెలుగు సాహిత్యంలో తనదైన స్థానాన్ని నిలుపుకున్నాడని హాజరైన పెద్దలు ప్రవీణ్ రెడ్డిని ప్రశంసించారు. జహీరాబాద్ లోని డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ- కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ రైటర్స్ మీట్ లో పాల్గొనడం పట్ల ప్రముఖ సాహితీవేత్త డా. కూరెళ్ళ విఠలాచార్య, జనభారతి సాహిత్య సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చొల్లేటి బ్రహ్మాచారి, రాధారపు బిక్షపతి , మోతుకూరు శ్రీనివాస్, కృష్ణయ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.